ప్రజాశక్తి
గురువారం 24 ఏప్రిల్ 2025 8 పేజీలు


ప్రకాశం


బాపట్ల

హంతకులెవరు..?


హత్య జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్ (ఫైల్)

- భూ వివాదాలా? రాజకీయ కక్షలా?
- వీరయ్య హత్యపై అన్ని కోణాల్లో పోలీసుల దర్యాప్తు
- పోలీసుల అదుపులో ప్రత్యర్థిగా ఉన్న ఓ యువ నేత
- నేరస్తులు ఎవరన్న దానిపై సిఎం చంద్రబాబు ఆరా

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

మాజీ ఎంపిపి ఎం.వీరయ్యచౌదరి హత్య జిల్లాలో సంచలనం కలిగించింది. సిఎం చంద్రబాబు, మంత్రులు బుధవారం నాడు ఆయన స్వగ్రామం అమ్మనబ్రోలు చేరుకుని నివాళులర్పించారు. వీరయ్య మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన వైద్యులు 53 కత్తిపోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఇంత కసిగా ఎవరు చంపారన్న దానిపైనే పోలీసు వర్గాల్లో తీవ్ర చర్చగా మారింది. కుటుంబాన్ని ఓదార్చేందుకు వచ్చిన సిఎం చంద్రబాబు కూడా జిల్లా నేతలతో హంతకులపై ఆరా తీశారు. ఎవరిపై అనుమానాలున్నాయని ప్రశ్నించారు. రెండు, మూడు క్లూలు ఉన్నాయని, దేనిపైనా నిర్ధారణకు రాలేకపోతున్నామని జిల్లా నేతలు సిఎం చంద్రబాబకు వివరించారు. కుటుంబీకులను కూడా ఏఏ వ్యాపారాలు చేస్తున్నాడు? ఎవరితో సంబంధాలున్నాయి? వివాదాలు ఎవరితోనైనా ఉన్నాయా? అని ప్రశ్నించారు. తమకు ఏమీ తెలియవని కుటుంబీకులు వెల్లడించారు. ఇక వీరయ్యను హత్య చేసిన తీరే పాలకపక్ష నేతలను దిగ్భ్రాంతికి గురిచేసింది. రెండు నిమిషాల్లో 53 కత్తిపోట్లు పడ్డాయంటే ఎంతో కసిగా చంపారని, ఆ స్థాయిలో వివాదాలు ఏమి ఉన్నాయని చర్చించుకుంటున్నారు. మరోవైపు పోలీసులూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. వీరయ్య ఫోన్ కాల్స్‌ను పరిశీలిస్తున్నారు. వాటిల్లో ఉన్న సంభాషణలను పరిశీలిస్తు న్నారు. హత్యకు తొలుత ఆయన చేసే మద్యం వ్యాపారంలో లావాదేవీ వ్యవ హారాలుగా భావించారు. అయితే తర్వాత భూవివాదాలు కూడా తెరపైకి వచ్చాయి. ఇప్పటికే పోలీసు బృందాలు పలు చోట్లకు వెళ్లాయి. దర్యాప్తు సాగిస్తున్నాయి. పది రోజులుగా రెక్కీ నిర్వహించాకే ఈ హత్య జరిగిందని భావిస్తున్నారు. సీసీ కెమెరాలు కూడా సక్రమంగా అందుబాటులో లేనందున నేరస్తులను గుర్తించడం కష్టంగా మారింది. పోలీసులకూ ఈ కేసు పెద్ద సవాలుగా మారింది. ఎస్పీ దామోదార్ సంఘటనా స్థలానికి చేరుకొని క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసు జాగిలాలూ నేరస్తులు ఏ వైపునకు వెళ్లారనేదీ గుర్తించాయి. హత్య చేసిన తర్వాత నిందితులు తాలూకా స్టేషన్ మీదుగానే కర్నూలు రోడ్డు వైపునకు వెళ్లారు. ఇక హత్యకు దారితీసిన అంశాలపై పలు రకాల చర్చలు సాగుతున్నాయి. రామాయపట్నం పోర్టు భూములు కొనుగోళ్లలో తలదూర్చారని, అవి కూడా కారణాలుగా అనుమానిస్తున్నారు. ఆ వైపు కూడా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. భూవివాదాలపైనే ఎక్కువ చర్చ సాగుతోంది. కావలి కేంద్రంగా నడిచిన భూదందాలో ఇతని పాత్ర ఏమైనా ఉందా? అనే కోణంలోనూ దర్యాప్తు సాగిస్తున్నారు. నిర్ధారణకు అయితే రాలేకపోతున్నారు. ఇటీవల వీరయ్య రియల్‌ఎస్టేట్ ▶ 2లో


వీరయ్యచౌదరి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబునాయుడు

నేరస్తులను వదిలిపెట్టం..


వీరయ్యచౌదరి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న చంద్రబాబు

- సమర్ధవంతమైన నాయకుడిని కోల్పోయాం..
- అండగా ఉంటాం
- సిఎం చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

హత్యా రాజకీయాలకు పాల్పడే వ్యక్తులు కాలగర్భంలో కలిసిపోతారని, వీరయ్యచౌదరి హత్య కేసులో నేరస్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఒంగోలులో మంగళవారం దారుణ హత్యకు వీరయ్య చౌదరి హత్య కేసులో నేరస్తులు ఎంతటి వారైనా వదిలిపెట్టేది ▶ 2లో

మున్సిపల్ ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టండి..

కలెక్టర్‌కు చీరాల కౌన్సిలర్ల వినతి

మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలి..

కలెక్టర్ వెంకటమురళి



శింగరాయకొండలో ర్యాలీలో పాల్గొన్న ముస్లిం సోదరులు

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా

భారీ శాంతి ర్యాలీ

భళా బాలికా..

- టెన్త్‌లో మెరిసిన విద్యార్థినులు
- జిల్లాలో 91.21 శాతం ఉత్తీర్ణత
- ప్రకాశం జిల్లాకు 7వ స్థానం
- పదో పరీక్షా ఫలితాలు విడుదల

గత 9 ఏళ్ల ఉత్తీర్ణతా శాతం పరిశీలిస్తే..

సంవత్సరం	మొత్తం విద్యార్థులు	పాసైన విద్యార్థులు	ఉత్తీర్ణతా శాతం	ర్యాంక్
2016	39,486	35771	90.59	12
2017	39,371	36,135	91.46	10
2018	38,642	37,841	97.93	1
2019	40,187	39,451	98.17	2
2020	41,542	41,542	100	-
2021	41,485	41,485	100	-
2022	41,061	32,151	78.30	1
2023	28,718	21177	73.74	12
2024	29,195	26,630	91.21	7


పది ఫలితాల్లో 591 మార్కులు సాధించిన ఒంగోలులోని బండ్లమిట్ట ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్ విద్యార్థి కోవూరి అక్షర

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పదోతరగతి పరీక్షా ఫలితాలలో బాలికలు మరోసారి హవాను కొనసాగించారు. బాలికలు మొత్తం పరీక్షలకు 29,195 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 26,630 మంది ఉత్తీర్ణులై 91.21 శాతం ఉత్తీర్ణను అందుకున్నారు. ఉత్తీర్ణతా శాతంలో ప్రకాశం జిల్లా 7వ స్థానంలో నిలిచింది. గత ఏడాది కంటే ఐదు స్థానాలను మెరుగుపరచుకోవటం విశేషం. వీరిలో బాలురు 14,684 మంది హాజరు కాగా 13,208 మంది ఉత్తీర్ణులై 89.85 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. బాలికలు 14,511 మంది హాజరు కాగా 13,422 మంది ఉత్తీర్ణులై 92.50 శాతం ఉత్తీర్ణతను అందుకున్నారు. ప్రభుత్వ, ఎయిడెడ్, గురుకులాలు, సాంఘిక సంక్షేమ పాఠశాలలు, కెజిబివిలు, ఆదర్శ పాఠశాలలలో సైతం విద్యార్థులు అత్యధిక మార్కులను సాధించిన ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు తాము తీసిపోమని నిరూపించారు.

కొవ్వొత్తులతో ర్యాలీ



కాశ్మీర్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ వైసిపి ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు నగరంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు ఇన్‌ఛార్జి చుండూరు రవి, మాజీ ఎమ్మెల్యే ఆదెన్న, పట్టణ అధ్యక్షులు కటారి శంకర్ పాల్గొన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు సిటీ

హంతకులెవరు.?

(మొదటిపేజీ తరువాయి)

వ్యాపారాలు బెంగుళూరు, వైజాగ్ వంటి నగరాల్లోనూ నిర్వహిస్తున్నారని చెబుతున్నారు. అక్కడ ఏమైనా వివాదాలున్నాయా? శత్రువులు ఉన్నారా? అనే కోణంలోనూ దర్యాప్తు సాగిస్తున్నారు. రాజకీయంగానూ, వ్యాపారాల్లోనూ వివాదాలు, శత్రువులపైనా దృష్టి సారించారు. నాగులుప్పలపాడు మండలం, ఉప్పుగుండూరుకు చెందిన ఓ యువ నేతను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతనే లొంగిపోయినట్లు సమాచారం. ఇతనిపై వీరయ్య ఇటీవల రౌడీషీట్ ఓపెన్ చేయించాడని చెబుతున్నారు. పలు కేసులు కూడా పెట్టించినట్లు సమాచారం. వీరిద్దరి మధ్య వ్యాపారాల పోటీపై వివాదం ఉన్నట్లు గుర్తించారు. అయితే హత్య జరిగాక అరగంటకు ఇతని ఫోన్ స్విఛాఫ్‌లో ఉన్నట్లు గుర్తించారు. అంతేకాకుండా పోలీసులు ఇతని కోసం ఆరా తీయగా పరారీలో ఉన్నాడు. బుధవారం నాడు అదుపులోకి తీసుకున్నారు. ఈ హత్యతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పినట్లు తెలిసింది. హత్యలు చేసుకునే స్థాయిలో తమ మధ్య గొడవలు లేవని ఆ యువనేత చెప్పినట్లు తెలుస్తోంది. ఈ యువనేత పాత్ర ఆ స్థాయిలో లేదని పార్టీ నేతలు కూడా భావిస్తున్నారు. పలు రకాల అనుమానాలున్నా పోలీసులు మాత్రం ఒక నిర్ధారణకు రాలేకపోతున్నారు. హంతకులు ఎవరన్నది అంతుచిక్కడం లేదు. మంత్రులు, ఎమ్మెల్యేలకు క్లూ కనిపించడం లేదు. హోంమంత్రి వంగలపూడి అనిత కూడా హుటాహుటిన ఒంగోలు చేరుకొని సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. అధికారంలో ఉన్నప్పుడు పార్టీ కీలక నేత హత్య గావించడం మంత్రులకూ మింగుడు పడటం లేదు. హంతకులు ఎవరన్నదానిపై చిన్నపాటి క్లూ కూడా దొరక్కపోవడంతో విస్మయానికి గురవుతున్నారు. నగరం నడిబొడ్డున పాలకపక్ష నేత హత్యకు గురికావడం అటు పార్టీ శ్రేణుల్లో ఆందోళన కలిగించింది. చాలా కాలం తర్వాత నగరంలో హత్యలు మొదలయ్యాయనే చర్చ కూడా తెరపైకి వచ్చింది. ప్రజల్లో భయం కూడా పెరిగే పరిస్థితి వచ్చింది. ఏదేమైనా హంతకులను గుర్తించడం పోలీసులకు సవాలుగా మారింది.

నేరస్తులను వదిలిపెట్టం..

(మొదటిపేజీ తరువాయి)

లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. ఒంగోలులో మంగళవారం దారుణ హత్యకు గురైన నాగులుప్పలపాడు మండలం మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్యచౌదరి మతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం బుధవారం స్వగ్రామమైన అమ్మనబ్రోలు తీసుకొచ్చారు. వీరయ్యచౌదరి కుటుంబాన్ని పరామర్శించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు బుధవారం మధ్యాహ్నం 3.50 నిమిషాలకు అమ్మనబ్రోలు చేరుకున్నారు. వీరయ్యచౌదరి మతదేహంపై పూలమాల వేసి.. నివాళులర్పించారు.. కుటుంబసభ్యులను పరామర్శించి.. ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ మంచి భవిష్యత్ ఉన్న యువనాయకుడిని కోల్పోయామన్నారు. క్రమశిక్షణ కలిగి ఎదుగుతున్న సమర్ధవంతమైన నాయకుడిని కోల్పోవడం బాధాకరమైన విషయమన్నారు. ఎవరికి కష్టం వచ్చినా ఆదుకొనే వ్యక్తి వీరయ్య అన్నారు. యువగళం పేరుతో లోకేష్ వంద రోజుల పాటు చేపట్టినపాదయాత్రలో పాల్గొని ఆయన సంకల్పం నెరవేర్చారన్నారు. గత ఎన్నికల్లో కూడా సంతనూతలపాడు నియోజకవర్గానికి సంబంధించి నాగులుప్పలపాడు మండలంలో ఎప్పుడూ రానంతగా పది వేల మెజారిటీ రావడానికి కషి చేశారని చెప్పారు. చీరాల నియోజకవర్గం బాధ్యతలు అప్పగించడంతో అక్కడ కొండయ్య గెలుపునకు కూడా కషి చేశారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజధాని కోసం అమరావతి రైతులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా నిలిచారన్నారు. అంచెలంచెలుగా ఎదుగుతూ మంచి భవిష్యత్ ఉన్న నాయకుడు హత్యకు గురవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నానని చెప్పారు. ఇటువంటి దుర్మార్గమైన హత్యా రాజకీయాలకు పాల్పడిన వ్యక్తులు కాలగర్భంలో కలిసి పోతారన్నారు. నేరస్తులను పట్టుకునేందుకు 12 టీములను ఏర్పాటు చేశామన్నారు. వీరయ్యచౌదరి కుటుంబానికి అండగా ఉంటామని, తమ సొంత కుటుంబంగా చూసుకుంటామని భరోసా ఇచ్చారు. వీరయ్యచౌదరి భార్య సుచరిత, కుమారుడు సిద్ధార్ధను వారి కుటుంబసభ్యులను ఓదార్చి.. ధైర్యం చెప్పారు. అనంతరం వేలాది మంది జనసమూహం మధ్య కన్నీటితో వీరయ్యచౌదరి భౌతికకాయానికి అంతిమ వీడ్కోలు పలుకుతూ అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో హోం మంత్రి అనిత, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్, బాల వీరాంజనేయస్వామి, అనగాని సత్యప్రసాద్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యేలు ఎం.మాలకొండయ్య, దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, బిఎన్.విజయకుమార్, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, దర్శి ఎర్రగొండపాలెం ఇన్‌ఛార్జిలు గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొని.. వీరయ్యచౌదరి మృతదేహం వద్ద నివాళులర్పించారు.

ప్రమాద బాధితులను ఆదుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు

ప్రజాశక్తి-దర్శి

ఉల్లగల్లు వద్ద జరిగిన ఆటో ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయి, గాయాల పాలైన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. దర్శి మండలం లంకోజనపల్లికి చెందిన 17 మంది వ్యవసాయ కూలీలు ఆటోలో మండలం అగ్రహారం గ్రామానికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆటో తిరగబడి బండి శారమ్మ అనే మహిళ మృతి చెందడంతో పాటు మరో పదిమందికి తీవ్ర గాయాలు అయ్యాయి. బాధితులను, వారి కుటుంబ సభ్యులను దర్శి ప్రభుత్వ వైద్యశాల వద్ద సిపిఎం బృందం పరామర్శించింది. ఈ సందర్భంగా మృతి చెందిన శారమ్మ కుటుంబం పరిస్థితి కడుదయనీయంగా ఉందన్నారు. భర్తకు 3 సంవత్సరాల క్రితం యాక్సిడెంట్ అయి కదలలేని పరిస్థితుల్లో ఉంటే కుటుంబ భారం అంతా నెత్తిన వేసుకొని ఆమె సంసారాన్ని సాగిస్తుందన్నారు. ఇప్పుడు తనని ఎవరు ఆదుకుంటారని భర్త పడుతున్న ఆవేదన వర్ణనాతీతమన్నారు. తీవ్ర గాయాలైన వారిని నరసరావుపేట, వినుకొండ లాంటి ప్రాంతాలకు పంపించారని తెలిపారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకోవాలని, పని ప్రదేశాలకు కూలీలకు తగిన ఆర్టీసీ బస్సు సౌకర్యాలను ప్రభుత్వం పెంచాలని, ఆటో డ్రైవర్లకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బాధితుల కుటుంబాలను పరామర్శించిన వారిలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు తాండవ రంగారావు, మండల కన్వీనర్ సందు వెంకటేశ్వరరావు, నాయకులు కెవి.పిచ్చయ్య పాల్గొన్నారు.



బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి-దొనకొండ: దొనకొండలోని బాధాపురం వెళ్లే ప్రధాన రహదారి ప్రక్కనే ఉన్న ఇంట్లో నిల్వ చేసిన 170 బస్తాల రేషన్ బియ్యంను బుధవారం విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. దొనకొండకు చెందిన మాదాల రాము తన ఇంటిని మాడిశెట్టి నారాయణ అనే వ్యక్తికి అద్దెకు ఇచ్చాడు. నారాయణ ఆ ఇంట్లో అక్రమంగా సేకరించిన రేషన్ బియ్యంను విక్రయించుకొని సొమ్ము చేసుకునేందుకు నిల్వ చేసుకున్నాడు. సమాచారం మేరకు విజిలెన్స్ సీఐ సీహెచ్ రవిబాబు, ఎస్ఐ నాగేశ్వరరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహశీల్దార్ రాధాకృష్ణలు ఆ ఇంటి వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో నారాయణ, రాములు అందుబాటులో లేకపోవటంతో వీఆర్వోలు మాచర్ల బొర్రయ్య, వీఆర్ఏ రాజేశ్వరీల సమక్ష్యంలో ఇంటి తాళం తీసి లోపలున్న 170 బస్తాల రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నారు. ఆ బియ్యంను సివిల్ సప్లయి గోడౌన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

ప్రజాశక్తి-సిఎస్ పురం: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకే పంపాలని మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని ఉప్పలపాడు యూపీస్కూల్‌లో ప్రధానోపాధ్యాయులు ఖాజా రహంతుల్లా అధ్యక్షతన వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తహశీల్దార్ మంజునాథరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు విద్య యొక్క అవశ్యకతను పిల్లలకు తెలియజేయాలని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. రకరకాల వేషధారణలో పిల్లలు ప్రదర్శించిన తీరు ఎంతో అద్భుతంగా ఉందన్నారు.

కార్మికుల దినోత్సవాన్ని జయప్రదం చేయండి

ప్రజాశక్తి-వెలిగండ్ల: మే 1న జరుగనున్న కార్మికుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని వెలిగండ్ల ప్రాజెక్టు అంగన్వాడీ యూనియన్ ప్రధాన కార్యదర్శి ముక్కు మహాలక్ష్మి అమ్మ అన్నారు. బుధవారం వెలిగండ్ల సిఐటీయు ఆధ్వర్యంలో అంగనవాడి కార్యకర్తల సమావేశం జరిగింది. పెట్టుబడిదారీ దోపిడీకి వ్యతిరేకంగా సాగే పోరాటములు ప్రపంచ కార్మిక వర్గాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చింది మేడే అనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు.

నూతన దంపతులకు ఎమ్మెల్యే ఉగ్ర ఆశీర్వాదం

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

హనుమంతునిపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు గంట పెద్దిరెడ్డి కుమార్తె, యక్కంటి శ్రీనివాసులురెడ్డి (లేట్) కుమారుడు నారాయణరెడ్డి వివాహ వేడుకల్లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్మ తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

పొదిలి నగర పంచాయతీ కమిషనర్‌గా నారాయణరెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

నగర పంచాయతీ కమిషనర్‌గా కె.ఎల్.ఎన్ నారాయణ రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న పి.శ్రీనివాసులు నరసరావుపేటకు వెళ్లడంతో కర్నూలు జిల్లాలో ఉన్న నారాయణరెడ్డి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ టిడిపి అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, ముల్లా ఖుర్దూస్, నాయకులు రసూల్, జ్యోతి మల్లికార్జున, టెంట్ హౌస్ నరసింహారావు, మౌలాలిపాల్గొన్నారు.



కమిషనర్‌ను సన్మానించిన నాయకులు

హనుమంతరావు స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

పదో పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని గంగవరం హను మంతరావు హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించారు. మొత్తం 40 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అందరూ ఉత్తీర్ణులైయ్యారు. నూరు శాతం ఉత్తీర్ణతను నమోదు చేశారు. ఎం.ప్రసన్నలక్ష్మి 592/600 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచింది. ఎన్‌వి. చంద్రలేఖ 589, ఎం.త్రివేణి 581, పి. కార్తీక్ 580 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బొడ్డు హనుమంతరావు ప్రధానోపాధ్యాయుడు వై. నరేంద్ర ఉపాధ్యాయులు అభినందించారు.






'పది' ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి- నాగులుప్పలపాడు

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో నాగులు ప్పలపాడు మండల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధజంచారు. ఉప్పుగుండూరు గ్రామంలోని సరస్వతీ హైస్కూల్ విద్యార్థులు మొత్తం 41 మంది పరీక్షకు హాజరు కాగా అందులో 40 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల కరస్పాడెండెంట్ ఎన్.నాగభూషణం తెలిపారు ఇండ్లా రోష్మిత్ భవాణి సాయిశ్రీ 584 మార్కులు, పాలపర్తి పూజిత రాఘవి 574 మార్కులు సాధించినట్లు తెలిపారు. 36 మంది ప్రథమశ్రేణి, నలుగురు ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా రాజమ్మ విద్యావాణి హైస్కూల్‌కు చెందిన 36 మంది పరీక్షకు హాజరు కాగా 32 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆపాఠశాల కరస్పాడెండెంట్ వెంకాయమ్మ తెలిపారు. రాచూరి అరుణ 586, మాదాసు భవ్యశ్రీ 582 మార్కులు, జ్యోతుల హష్మి 580 మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. ఆక్స్‌పర్డ్ హైస్కూల్ లో మొత్తం 93 మంది విద్యార్థులు హాజరు కాగా 92 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆ పాఠశాల డైరెక్టరు సత్యనారాయణ తెలిపారు. రావెళ్ళ రమ్యశ్రీలక్ష్మి 594 మార్కులు, ఈతా నాగసాయి అమూల్య 593 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు.


రోష్మిత్ భవాణి సాయిశ్రీ


పూజిత రాఘవి


ఎం.భవ్యశ్రీ


అరుణ

బివి.సుబ్బయ్య హైస్కూల్

విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-సంతనూతలపాడు

10వ తరగతి పరీక్షా ఫలితాలలో మండల పరిధిలోని పేర్నమిట్ట బివి. సుబ్బయ్య హై స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. టి. అనీల్ కుమార్, కె.బ్రహ్మచరణ్ 586 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారు. ఎ. బ్రహ్మారెడ్డి 583, ఇ. పూర్ణవంశీ 582 మార్కులు సాధించారు. 63 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.కోటిలింగం, ప్రధానోపాధ్యాయుడు వై.వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.






ఈతముక్కలలో 92శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి- కొత్తపట్నం

కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామం లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులు పదోతరగతి పరీక్ష ఫలితాల్లో 92 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ పద్మావతి తెలియ జేశారు. ఆకురాతి గీతిక 591 మార్కులు సాధించి ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ సాధించినట్లు తెలిపారు. పొన్నపూడి శిరీష 576, దార్ల దుర్గాభవాని 572, ఆవుల జోషిరాణి 568 మార్కులు సాధించారు. మరో 15 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఇఒ పద్మావతి, పాఠశాల ప్రధానో పాధ్యాయుడు చెంచు పున్నయ్య, ఉపాధ్యాయులు, గ్రామ స్తులు తదితరులు అభినందించారు.


విద్యార్థులకు స్వీట్లు తినిపిస్తున్న ఎంఇఒ, ప్రధానోపాధ్యాయుడు


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లాకలెక్టర్ తమీమ్ అన్సారియా

'సంఘం శరణం గచ్ఛామి' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

2025 సామాజిక చైతన్య సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జీవిత చిత్రం-'అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ వారిచే' సంఘం శరణం గచ్ఛామి' కళారూపకం (నాటకం) మే 8న ఒంగోలు, అంబేద్కర్ భవనంలో, 9న మద్దిపాడులో ప్రదర్శి స్తున్నట్లు కెవిపిఎస్ నాయకులు తెలిపారు. ఆధునిక రంగస్థలంపై 'అంబేద్కర్' ప్రదర్శన విజయవంతం కావాలని కాంక్షిస్తూ కలెక్టర్ తమీమ్ అన్సారియా కెపిపిఎస్ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా రాజ్యాంగాన్ని రూపకల్పన చేశారన్నారు. అంబేద్కర్ అందరివాడని, రాజ్యాంగాన్ని అనుసరించి ప్రభుత్వాలు పరిపాలన సాగిస్తున్నట్లు తెలిపారు. సమాజంలోని అంతరాలు తొలగించడం కోసం ప్రతి ఒక్కరూ చైతన్యంతో కషి చేయాలని సూచించారు. కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రఘురాం మాట్లాడుతూ అంబేద్కర్ జీవితచరిత్రను 'సామాజిక చైతన్య సాంస్కృతి ఉత్సవాల' పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తున్నట్లు తెలిపారు. ఆధునిక హంగులతో వేస్తున్న నాటకాల జయప్రదానికి హార్థికంగా, ఆర్థికంగా సహకరించి సామాజిక ఉద్యమాన్ని బలపరచాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వేసపోగు మోజేష్ జె. సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి- మద్దిపాడు

పదో తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ఎంఇఒలు ఆంజనేయులు, శ్రీనివాసరావు తెలిపారు. పెద్దకొత్తపల్లి జడ్‌పి హైస్కూల్ విద్యార్థిని కె. దీప్తి 582 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించినట్లు తెలిపారు. లింగంగుంట స్కూల్ విద్యార్థి సిహెచ్.సుశాంత్ కుమార్ 574 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ఇనమనమెళ్లూరు పాఠశాల విద్యార్థిని శ్రీ భవ్య 562, మద్దిపాడులోని కడియాల యానాదయ్య ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని శ్రీలక్ష్మి 548, తెల్లపాడు పాఠశాల విద్యార్థిని వసుంధర 549, కారుమూడివారిపాలెం పాఠశాల విద్యార్థిని వి.అశ్విని 549 మార్కులు, బసవన్నపాలెం పాఠశాల విద్యార్థిని ఆర్.వసుధ 526 మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎంఇఒలు అభినందలు తెలిపారు.

శ్రీ నారాయణ విద్యార్థుల ప్రభంజనం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో శ్రీనారాయణ హై స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సష్టించారు. ఎం. గాయత్రి 575, పి.వైష్ణవి 572, ఆర్.ఆశ్రిత, కె.తేజ 562 మార్కులు సాధించారు. ఆరుగురు విద్యార్థులు 550కు పైగా మార్కులు సాధించారు. 20 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ బి.సురేష్ బాబు, హెచ్‌ఎం పి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించారు.





దీప్తి


ఎం. గాయత్రి

నేతాజీ స్కూల్ విద్యార్థుల విజయకేతనం

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని ఇనమనమెళ్లూరు గ్రామంలోని నేతాజీ హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మోరబోయిన అజయ్ కుమార్ 584 మార్కులతో మండల స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడు. నైనాల చంద్రకాంత్ 581 మార్కులు సాధించాడు. 8 మంది విద్యార్థులు 550కి మార్కులకు మార్కులు సాధించారు. 19 మంది విద్యార్థులు 500 మార్కులకు పైగా మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ సాయి కిరణ్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

శ్రీచైతన్య విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి-టంగుటూరు

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో స్థానిక శ్రీ చైతన్య స్కూల్ విద్యా ర్థులు విజయకేతనం ఎగుర వేశారు. బాపతు ప్రీతి 592 మార్కులు, విఎస్ఎల్ భవాని 591, బిల్లా అనూష్, బడుగు రమ్య 589 మార్కులు సాధించారు. 46 మంది విద్యార్థులు 500 కు పైగా, 30 మంది విద్యార్థులు 540 కుపైగా మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వి.వి. రమణ, ప్రధానోపాధ్యాయురాలు ఎన్. వెంకాయమ్మ, డైరెక్టర్ రాజసింహ అభినందించారు.


విధ్యార్డులను అభినందిస్తున్న కరస్పాండెంట్

'సహస్ర' విద్యార్థులకు ఉత్తమ మార్కులు

ప్రజాశక్తి- టంగుటూరు

జరుగుమల్లి మండలం లోని సహస్ర ఉన్నత పాఠశాల విధ్యార్డులు పదోతరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ గుమ్మళ్ళ శ్రీనివాస్ తెలిపారు. వై.మురళీ 589, . మహీధర్ 582,సిహెచ్. మదన్ 575 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల అకడమిక్, ఎక్సిక్యూటివ్ డైరెక్టర్ గుమ్మళ్ళ త్రిసంధ్య, పాఠశాల ప్రిన్సిపల్ బ్రహ్మయ్య, ఉపా ధ్యాయులు అభినందించారు.


వై. మురళి


మహీధర్


కాంతారావు దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

కాంతారావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- చీమకుర్తి

బండ్లమూడి క్లస్టర్ చైర్మన్ మరియు బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టిఎల్.కాంతారావు విద్యాభివద్ధికి చేసిన సేవలు అభినందనీయమని ఎంఇఒ కె.శివాజీ తెలిపారు. కాంతారావు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అభినందన సభ నిర్వహించారు. సభకు యు. బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ కాంతారావు గతంలో ఎంఇఒగా, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, క్లస్టర్ చైర్మన్ 39 సంవత్సరాల పాటు విద్యాభివద్ధికి కృషి చేశారని తెలిపారు. ఆయన కృషి అభినందనీమని తెలిపారు. ఈ సందర్భంగా కాంతారావు దంపతులను ఎంఇఒ శివాజీ, పాఠశాల ఉపాధ్యాయులు, క్లస్టర్ పరిధిలోని ప్రధానోపాధ్యాయులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వ భారతి, బ్రహ్మయ్య, వద్ది శ్రీనివాసరావు,మాధవి, ఫణిభూషణ్, సింగయ్య, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాంబాబు, భాస్కర శాస్త్రి, రంగారావు, సంపూర్ణ, ఎస్‌ఎంసి చైర్మన్ రమేష్, ఎంపిటిసి విజయలక్ష్మి, మాజీ సర్పంచి శేషిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



స్వీట్ తినిపిస్తున్న డైరెక్టర్ ఎం వెంకటేశ్వర్లు (ఎంవి)

చీరాల 'శ్రీ గౌతమి' ప్రభంజనం

ప్రజాశక్తి - చీరాల

శ్రీ గౌతమి హై స్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ప్రభంజనం సృష్టించారు. రొశయ్య కాలనీకి చెందిన ఎ కుదుస్ 596 మార్కులు సాధించారు. ఉత్తమ ఫలితం సాధించిన విద్యార్థి కుదూస్‌కు డైరెక్టర్ ఎంవి శుభాకాంక్షలు తెలిపారు. తమ విద్యార్థులకు అపార అనుభవం కలిగిన అధ్యాపకులచే నాణ్యమైన విద్యను అందించడం వల్లనే ఇంతటి ఫలితాలు సాధ్యమైనట్లు తెలిపారు.



అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన

విజ్ఞాన భారతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చీరాల

స్థానిక విజ్ఞాన భారతి హై స్కూల్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు డైరెక్టర్ టి భూపేంద్ర, ప్రిన్సిపాల్ షేక్ కరీముల్లా తెలిపారు. 179 మంది పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని అన్నారు. వేటపాలెం మండలం కొత్తపేటకు చెందిన తమ విద్యార్థిని పూండ్ల నాగవల్లి మనోజ్ఞ, పందిళ్లపల్లికి చెందిన పల్లప్రోలు దాక్షాయణి 593 మార్కులు సాధించగా, దేశాయిపేటకు చెందిన పింజల కమల్ 590, గూడ దీపిక, షేక్ అనీసా తబస్సుమ్, పసుమర్తి కార్తీక్ 589 మార్కులు సాధించారని అన్నారు. 179లో 16 మంది 580పైగా, 66 మంది 550కిపైగా, 126 మంది 500పైగా మార్కులు సాధించినట్లు తెలిపారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, సిబ్బందిని డైరెక్టర్లు మేజర్ డాక్టర్ టి రోశయ్య, టి భూపేంద్ర, ఎం బ్రహ్మయ్య, జి సుబ్బారావు అభినందించారు.



అభినందిస్తున్న ఎంఈఓలు పి లాజర్, టి నవీన్ కుమార్

'వనజాచంద్రిక' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చెరుకుపల్లి

మండలంలోని గూడవల్లి వనజాచంద్ర విద్యాలయం ప్రథమ స్థానం సాధించింది. పాఠశాల విద్యార్థులు సిహెచ్ లక్ష్మీప్రియ 582 మార్కులతో మండల ప్రథమ స్థానంలో నిలిచారు. టి సాయి జస్వంత్, పి పవన్ కుమార్ రెడ్డి 581, ఎస్ షణ్ముఖ చైతన్య 580 మార్కులు సాధించారు. చెరుకుపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థి జె పద్మజ 580, గుల్లపల్లి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థి షేక్ అఫ్రిన్ 577 మార్కులు సాధించినట్లు ఎంఈఓ పి లాజర్, టి నవీన్ కుమార్ తెలిపారు. గూడవల్లి వనజ చంద్ర పబ్లిక్ స్కూల్, బాల భారతి విద్యా విహార్, చెరుకుపల్లి లిటిల్ హార్ట్ స్కూల్ విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారు.

'రాఘవేంద్ర' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చీరాల

రాఘవేంద్ర స్కూల్ విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ గవిని మణికుమార్ తెలిపారు. తమ పాఠశాల నుండి పరీక్షకు హాజరైన 18 మంది ఉత్తీర్ణత సాధించడం ఎంతో గర్వకారణం అన్నారు. వీరిలో 11 మందికి 500పైగా మార్కులు సాధించారని తెలిపారు. గంజాల హరికారెడ్డి 577, గవిని కిరణ్మయి యాదవ్ 565 మార్కులు సాధించారని అన్నారు.

యూనివర్సల్ విద్యార్థుల నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి - ఇంకొల్లు

వంకాయలపాడు యూనివర్సల్ హై స్కూలు నుండి 79 మంది విద్యార్థినీ, విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలకు చెందిన వెంకట తిరుమల గోపీచంద్ 582, వజ్జ సాయి సనుజాశ్రీ 581, వట్టిగుంట మోహన్ సాయి కృష్ణ 574 మార్కులు సాధించి పాఠశాలస్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు.

నూరుశాతం ఉత్తీర్ణతతో పూసపాడు డ్రీమ్స్

పూసపాడు డ్రీమ్స్ ఉన్నత పాఠశాల నుండి పరీక్షకు హాజరైన 56 మంది ఉత్తీర్ణులై నూరు శాతం ఫలితాలు నమోదు చేసుకున్నారు. ఈ పాఠశాల నుండి వనపాల వాసవి 590, దేవగిరి సాయి దీపిక 588, ఎరిచర్ల నిస్సి 587 మార్కులు సాధించారు. యూనివర్సల్, డ్రీమ్స్ స్కూళ్లలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ రాధాకృష్ణమూర్తి, కరస్పాండెంట్ డైరెక్టర్ సతీష్ చంద్ర అభినందించారు

పెసర్లంక విద్యార్థినికి ప్రథమస్థానం

ప్రజాశక్తి - భట్టిప్రోలు



టి సుహిత (594)

మండలంలోని పెసర్లంక డికె ఉన్నత పాఠశాల విద్యార్థిని టి సుహిత 594 మార్కులతో మండల ప్రథమ స్థానం, పెద్దపులివర్రు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థిని మట్టి వెంకటలక్ష్మి దుర్గ 589 మార్కులతో ద్వితీయ స్థానం, పెసరలంక ఉన్నత పాఠశాల విద్యార్థిని జి మోహిత 588 మార్కులతో తృతీయ స్థానం సాధించారు. పెసర్లంక ఉన్నత పాఠశాలకు చెందిన ఎం భవ్య శ్రీ 587 మార్కులతో 4వ స్థానంలో నిలిచినట్లు ఎంఇఒ పులి లాజర్, నీలం దేవరాజ్ తెలిపారు. ఐలవరం జెడ్పి ఉన్నత పాఠశాల్లో 89 శాతం, వెల్లటూరు జెడ్పి ఉన్నత పాఠశాల్లో 76శాతం, పెసర్లంక డికె జెడ్పి ఉన్నత పాఠశాల్లో 98.4శాతం, పెద్దపులివర్రు జెడ్పి ఉన్నత పాఠశాల్లో 95.34 శాతం, పల్లికోన జెడ్పి ఉన్నత పాఠశాల్లో 61 శాతం ఉత్తీర్ణత సాధించగా టిఎం రావు ఉన్నత పాఠశాల (ఎయిడెడ్) 85శాతం, సూరేపల్లి విపి అండ్ జిఎస్ఎం ఉన్నత పాఠశాల 90.3 శాతం చొప్పున ఉత్తీర్ణత సాధించారు. మండల వ్యాప్తంగా 84.2శాతం లభించినట్లు చెప్పారు. బాలికలు 90.14శాతం, బాలురు 78.5శాతం చొప్పున ఉత్తీర్ణులయ్యారు.

విశ్వశాంతి విద్యార్థుల విజయభేరి

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు విజయ దుందుభి మోగించినట్లు కరస్పాండెంట్ ఎంపి వెంకట్రావు తెలిపారు. గోగినేని బ్లెస్సి మేఘన 594, గురిగిశెట్టి లక్ష్మీ నమ్రతా 591, మహమ్మద్ షైస్త 590 మార్కులు సాధించారని తెలిపారు. నూరుశాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 500పైగా 83 మంది సాధించారని తెలిపారు.



మేఘన 594, లక్ష్మీ నమ్రతా 591, మహమ్మద్ షైస్త 590

'వివేక' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి - కొల్లూరు



జోషిత 590

పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫలితాల్లో వివేక స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఉప్పు జోషిత 590, అస్మిత 589, గాజుల మహాలక్ష్మి 587, వరికూటి డివ్యంత్ 583 మార్కులు సాధించారని డైరెక్టర్ రావిపాటి వీర నారాయణరావు తెలిపారు. 550 పైగా 10 మంది, 500పైగా 26 మంది సాధించారని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను, బోధించిన ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గుత్త వెంకటరత్నం, కె రామరాజు, ప్రిన్సిపాల్ సిహెచ్ రమేష్, రత్నకుమారి అభినందించారు.

మండల టాపర్‌గా చేబ్రోలు చైతన్య శ్రీ

ప్రజాశక్తి - అమృతలూరు



చేబ్రోలు చైతన్య శ్రీ

పదవ తరగతి ఫలితాల్లో మోపరు జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థిని చేబ్రోలు చైతన్య శ్రీ 585మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు ఎంఇఒ కలపాల రమేష్ తెలిపారు. మండలంలో 288 మంది విద్యార్థులు హాజరుకాగా 224 మంది ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. వీరిలో బాలురు 116 మందికి 108 మంది, బాలికలు 126 మందికి 108 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. మండలంలో 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, రెండు ప్రైవేటు పాఠశాలలు ఉన్నట్లు చెప్పారు. వీటిలో సీక్రెట్ హార్ట్ పాఠశాల విద్యార్థి జి దేవిశ్రీ 585 మార్కులు సాధించి ద్వితీయ స్థానంలో నిలవగా పెదపూడి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థిని కె సౌజన్య 577 మార్కులతో తృతీయ స్థానం సాధించింది అన్నారు.

బెల్ అండ్ బెన్నెట్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అద్దంకి

తమ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని బెల్ అండ్ బెన్నెట్ హై స్కూల్ హెచ్‌ఎం ఆర్వే విజయ్ కుమార్ తెలిపారు. తమ విద్యార్థి బి సురేంద్రబాబు 593, జి సాయి చరణ్ 582 మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచినట్లు తెలిపారు. పరీక్షకు హాజరైన 88 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 550 పైగా 21 మంది, 500కు పైగా 48 మంది మార్కులు సాధించారని తెలిపారు. అత్యధిక ఫలితాలు సాధించడంలో శ్రమించిన విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని అభినందించారు. ప్రతి ఇద్దరిలో ఒకరు 500పైగా, నలుగురిలో ఒకరు 550పైగా సాధించినట్లు తెలిపారు.



బి సురేంద్రబాబు (593)



జి సాయి చరణ్ (582)

ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

ప్రజాశక్తి - అద్దంకి



గండు రాము (597)



ఎం హర్షిని (593)

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత శాతంతో విజేతలుగా నిలిచారు. 13 ప్రభుత్వ పాఠశాలలు, 10 ప్రైవేటు పాఠశాళ్ల తోపాటు శ్రీ చైతన్య పాఠశాల ఉన్నాయి. తిమ్మాయపాలెంకు చెందిన గండు రాము అనే విద్యార్థి 597మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. పట్టణంలోని జెడ్పి బాలికల ఉన్నత పాఠశాల ఎం హర్షిని 593 మార్కులు, జెడ్పి ఉన్నత పాఠశాల శంఖవరంపాడు చెందిన బి తేజ యశ్వంత్ 592 మార్కులు, చక్రాయపాలెం జెడ్పి ఉన్నత పాఠశాలకు చెందిన వంకాయలపాటి యశ్విని 564 మార్కులు, అద్దంకి భార్గవ్ మణికంఠ 575 మార్కులు సాధించారని ఉపాధ్యాయులు కెవి శ్రీనివాసరావు తెలిపారు. హెూలీఫెయిత్ పాఠశాలకు చెందిన మేడికొండ వీరయ్య చౌదరి 593, బి నందిని 592 మార్కులు సాధించిందని తెలిపారు. బెల్ అండ్ బన్నేట్ పాఠశాలకు చెందిన బి హేమంత్ 593 మార్కులు సాధించారు. భాష్యం విద్యార్థి షేక్ అరిషియా 594, షేక్ అశ్విని సైద 585 మార్కులు సాధించారని తెలిపారు. తిమ్మాయపాలెం జెడ్పి ఉన్నత పాఠశాల్లో అమర సూది తేజ 590 మార్కులు సాధించారు.



విద్యార్థులను అభినందిస్తున్న అరుణ్‌కుమార్

అత్యుత్తమ ఫలితాలతో హెూలీ ఫెయిత్

ప్రజాశక్తి - అద్దంకి

గత 25ఏళ్లగా తమ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడంలో అగ్రశ్రేణిలోనే ఉన్నారని హెూలీ ఫెయిత్ హై స్కూల్ కరస్పాండెంట్ పి హెప్సీబా అరుణ్ కుమార్ అన్నారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. 80 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారని అన్నారు. ఎం గేయ అక్షయ గీతిక 595, ఎం వీరయ్య చౌదరి 593, బి నందిని 592, జి నీరజ్ సాయి 591 మార్కులు సాధించినట్లు చెప్పారు. 590పైగా నలుగురు, 550 పైగా 26 మంది, 500 కు పైగా 55 మంది మార్కులు సాధించారని అన్నారు.

'వివేకానంద'లో అత్యుత్తమ ఫలితాలు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



భార్గవి 591



తబస్సుమ్ 590



సాయి రేష్మిత 590

స్థానిక వివేకానంద పాఠశాల విద్యార్థిని పి తేజ స్మిత 595 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. శ్రీ హర్షిణి పాఠశాల విద్యార్థిని జొన్నలగడ్డ భాను ప్రత్యూష 592, రాయల్ హై స్కూల్ విద్యార్థిని పెంట్యాల సాయి రేష్మిత 590, రేవంత్ కుమార్ 588 మార్కులు సాధించారు. 500పైగా 75 మంది సాధించారు. శ్రీనివాస హైస్కూల్ కు చెందిన విద్యార్థిని షేక్ సుమయ్య 583, వలపర్ల సుమేధా హైస్కూల్ విద్యార్థిని తమ్మిశెట్టి లక్ష్మీ సుప్రజ 584 సాధించారు. పాఠశాలల కరస్పాండెంట్లు ఏలూరి కృష్ణమూర్తి, గడ్డం ఆంజనేయులు, పేరం రవీంద్రబాబు, కుడారి మధుబాబు, వీరగంధం శ్రీనివాస్, సురేష్, ప్రమీల తమ విద్యార్థులను అభినందించారు.

సత్తా చాటిన ప్రభుత్వ విద్యార్థినిలు

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ద్రోణాదుల, వలపర్ల, కోలలపూడి జెడ్పి ఉన్నత పాఠశాల విద్యార్థులు లక్కిశెట్టి భార్గవి 591, షేక్ ఫాజియా తబస్సుమ్ 590, జి శ్రీ నాగ తేజ 579 మార్కులు సాధించి సత్తా చాటారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన 904 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 840 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు ఎంఇఒ ఎంసిహెచ్ వస్రాం నాయక్ తెలిపారు.

సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగత పరీక్షా ఫలితాలలో సత్తా చాటినట్లు ఎంఇఒలు సురేఖ, రామారావు తెలిపారు. ఉత్తమ పలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఇ జయరవిబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల పరిధిలోని 12 హైస్కూళ్లలకు చెందిన 553 మంది విద్యార్థులు పదో తగతి పరీక్షకు హాజరు కాగా 515 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఇఒ-2 రామారావు తెలిపారు. 8 ప్రభుత్వ పాఠశాలకు చెందిన 311 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుగాక 275 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు 242 మందికి గానూ 240 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మండలం మొత్తం మీద 94 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు తెలిపారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలకు చెందిన 88 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 88 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పివి. మహాజశ్రీ 581 మార్కులతో ప్రథమ స్థానం, బి. గంగా భవ్య 575 మార్కులతో ద్వితీయ స్థానం, ఎన్.భార్గవి 569 మార్కులతో తతీయ స్థానం సాధించాడు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 73 మంది పరీక్షకు హాజరు కాగా 54 మంది ఉత్తీర్ణులయ్యారు. ఐ. చంద్రశేఖర్ 579 మార్కులు, బి.నాని , ఎం.శిరీష 515 మార్కులు, ఎన్. మనో తేజ 509 మార్కులు సాధించారు. ఉప్పలపాడు జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో 22 మంది పరీక్షకు హాజరు కాక 21 మంది ఉత్తీర్ణులయ్యారు సిహెచ్.మదుల 572, ఎన్.శ్రీ మహిత 539, కె.రాజేష్ 510 మార్కులు సాధించారు. వెన్నూరు జడ్‌పిహెచ్ఎస్‌లో 31 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 29 మంది ఉత్తీర్ణులయ్యారు. కె. ఇందుప్రియ 559, కె.బ్రహ్మణి 558, కెఎల్. త్రివేణి 552 మార్కులు సాధించారు. ముప్పవరం జడ్‌పిహెచ్ఎస్‌లో 21 మందికి గాను 15 మంది ఉత్తీర్ణులయ్యారు ఎం.శ్రీవల్లి 520 మార్కులు సాధించింది. నేతివారిపాలెం జడ్‌పిహెచ్ఎస్‌లో 21 మందికి 19 మంది ఉత్తీర్ణులయ్యారు. బి. ద్వారక 543, ఆర్.వినయ 527 మార్కులు సాధించారు. పెద్దకల్లగుంట జడ్‌పిహెచ్ఎస్‌లో 26 మందికి 25 మంది ఉత్తీర్ణులయ్యారు కె.అనిత 558, వై.కిషోర్ 552, కె.శిరీష 534 మార్కులు సాధించారు. పెట్లూరు జడ్‌పిహెచ్ఎస్‌లో 29 మందికి 24 మంది ఉత్తీర్ణులయ్యారు. పి.పార్థు, పి. శిరీష 536, వి. కీర్తన 535, పి.రోజ్ మేరీ 521 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఇఒలు సురేష్, రామారావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అరుణ, ఐసిడిఎస్ పీడీ మాధవీ లత , పంచాయతీరాజ్ ఎఇ ప్రసాద్, ప్రభుత్వం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారావు, సిఆర్‌పిలు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఎంఇఒలు



పివి. హిమజ శ్రీ



చంద్రశేఖర్



జే.ప్రణతి



.సిహెచ్.మదుల

శింగరాయకొండ విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-శింగరాయకొండ

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు తమ సత్తా చాటారు. మూలగుంటపాడు ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థిని ఎస్‌కె.అంజు పర్వీన్ 590 మార్కులతో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. శ్రీ విద్యానికేతన్ హైస్కూలు విద్యార్థిని టి.వైష్ణవి 595 మార్కులతో ప్రైవేటు పాఠశాలల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. పాత శింగరాయకొండ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 12 మందికి అందరూ పాసై నూరు శాతం ఉత్తీర్ణ సాధించారు. పాకల జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 80 మందికి 60 మంది ఉత్తీర్ణత సాధించారు. ఊళ్ల పాలెం హైస్కూల్‌లో 81 మందికి 55 మంది ఉత్తీర్ణత సాధించారు మూలగుంటపాడు గవర్నమెంట్ హైస్కూల్‌లో 75 మందికి 50 మంది ఉత్తీర్ణత సాధించారు. శింగరాయకొండ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 105 మంది గానూ 81 మంది ఉత్తీర్ణత సాధించారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 84 మంది విద్యార్థులకు 80 మంది ఉత్తీర్ణత సాధించారు. శ్రీ విద్యానికేతన్ హైస్కూల్‌లో 122 మందికి 114 మంది ఉత్తీర్ణత సాధించారు. టి. వైష్ణవి 595 మార్కులు, ప్రవీణ్ రెడ్డి 594 మార్కులు సాధించి మండలంలో సత్తా చాటారు. శ్రీ వివేకానంద హైస్కూల్‌లో 26 మందికి 26 మంది ఉత్తీర్ణత సాధించారు. రాయపూడి రాజేష్ అనే విద్యార్థికి 575 మార్కులు సాధించాడు. భాష్యం హైస్కూల్‌లో 29 మందికి గానూ 28 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎస్‌టిజోసెఫ్ పాఠశాలలో 21 మందికి 20 మంది ఉత్తీర్ణత సాధించారు. పి.ఆనంద్ బాబు. ఎన్ హరీష్ 562 మార్కులు సాధించారు. ఎస్‌టిజోన్స్ పాఠశాలలో 60 మందికి 57 మందిఉత్తీర్ణత సాధించారు. అమత వర్షిణి 591 మార్కులు సాధించింది. శ్రీ చైతన్య టెక్నో హైస్కూల్‌లో 98 మందికి 98 మంది ఉత్తీర్ణత సాధించారు.ఎస్‌కె.షఫియా హసీనా 593 మార్కులు సాధించింది. లోటస్ హైస్కూల్‌లో 45 మంది గానూ 43 మంది ఉత్తీర్ణత సాధించి. షేక్ ఇమ్రాన్ 590 మార్కులు సాధించాడు. 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ఎంఇఒలు కత్తి శ్రీనివాసరావు, ఆవుల శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు.



వైష్ణవి



అంజు పర్వీన్

ప్రైవేటు పాఠశాలల విద్యార్థుల హవా

ప్రజాశక్తి-కొండపి

పదోతరగతి పరీక్షా ఫలితాల్లో ప్రైవేటు పాఠశాల విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించారు. కె.ఉప్పలపాడు గ్రామంలోని పాపారావు హై స్కూల్ విద్యార్థిని కొండపి వెంకట మోషితకృష్ణశ్రీ 596 మార్కులు సాదించింది. పెట్లూరు సహాజానంద హైస్కూల్ విద్యార్థిని బి.సాయి చైతన్య 589 , అనకర్లపూడి గ్రామం వద్ద ఉన్న శాంతినికేతన్ హై స్కూల్ విద్యార్థిని వై. సౌమ్య588 మార్కులు సాధించారు.

పాపారావు హైస్కూల్‌లో..

కె.ఉప్పలపాడులోని పాపారావు హైస్కూల్‌లో 71 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. కెవి.మోషితకృష్ణశ్రీ 596 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ర్యాంకు సాధించింది. 39 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారు. 61 మంది 500లకు పైగా మార్కులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ శశిర్ తెలిపారు.

సహజానంద హైస్కూల్‌లో..

పెట్లూరు సహజానంద హైస్కూల్ లో 77 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 75 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కరస్పాండెంట్ అడ్డాల శ్రీనివాసరావు తెలిపారు. బి.సాయి ంచైతన్య 589 మార్కులు, బి.శశిధర్‌రెడ్డి 588, సిహెచ్. శోభారాణి 587 మార్కులు సాధించినట్లు సాధించాడు. స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు తెలిపారు.

శాంతినికేతన్ హైస్కూల్‌లో

కొండపి శాంతినికేతన్ హైస్కూల్‌లో మొత్తం 60 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. 45 మంది విద్యార్థులు 500 మార్కులు పైగా సాధించారు. యర్రమోతు సౌమ్య 588, యం.జెల్లి 586 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ మలసాని హరినాథ్ శుభాకాంక్షలు తెలిపారు.

హ్యాపికిడ్స్ హైస్కూల్‌లో

కొండపిలోని కామేపల్లి రోడ్డులోనున్న హ్యాపికిడ్స్ స్కూల్ విద్యార్థులు మొత్తం 34 పరీక్షలకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణత సాధించారు. బి. పవన్ కుమార్ 585, కె.బషిత 581, వి. యశస్విని 580 మార్కులు సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ అపర్ణ అభినందించారు.



వెంకట మోషితకృష్ణశ్రీ



సాయిచైతన్య




శశిధర్‌రెడ్డి



సీభారాణి



సౌమ్య



పవన్‌కుమార్

విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-చీమకుర్తి

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. స్థానిక గురుకుల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని పి. హామీలారాణి 600/587 మార్కులు, కె.భూమిక 584 మార్కులు సాధించారు. బండ్లమూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మురారి హేమంత్ కుమార్ 583 మార్కులు సాధించాడు. పల్లామల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని వలేటి రాజ్యలక్ష్మి 582 మార్కులు, బివి.పూజిత 573 మార్కులు సాధించారు. దేవరపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వి.లీలా ఈశ్వర్ 568, విజభాగ్యశ్రీ 562 మార్కులు సాధించారు. గోనుగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని నెప్పలి లక్ష్మీ ప్రసన్న 555 మార్కులు సాధించింది.ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అభినందించారు.



హేమంత్ కుమార్

'డిఆర్ఆర్ఎంఎం' హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

పదవతరగతి పరీక్షల ఫలితాలలో ఒంగోలు డిఆర్ఆర్ఎంఎం మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. పాఠశాలకు చెందిన కాల్వకుంట కుందనితారెడ్డి 584/600, దమ్మాయి తన్మయి 572/600,ధరణి 552/600 మార్కులు సాధించారు. పరీక్షలకు మొత్తం 109 మంది హాజరు కాగా 85 మంది (78శాతం) ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పతకమూరి వెంకటరావు తెలిపారు. 14మంది విద్యార్థులు 500పైగా మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. గత మూడేళ్లుగా పట్టణ మున్సిపల్ పాఠశాలలో మొదటి ర్యాంకుతో తమ పాఠశాల హ్యాట్రిక్ సాధించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు, అందుకు కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయ బందానికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చావలి వెంకటరమణ, శ్రీను,రాజ్యలక్ష్మి , సురేష్ , పద్మజ , స్వప్న , హుస్సేన్ , సువర్చల, దేవి ,పాఠశాల పూర్వ విద్యార్థి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్

'నిర్మల్' విద్యార్థుల ప్రభజనం

ప్రజాశక్తి- టంగుటూరు

పదవ తరగతి పరీక్షా ఫలితాలలో మండల పరిధిలోని కందులూరు గ్రామంలోని నిర్మల్ హైస్కూల్ ప్రభంజనం సృష్టించారు. ఆవుల మహతి 582 మార్కులు, మద్దులూరి లక్ష్మీ శైలజ 575, మనం కావ్య శ్రీ 547 మార్కులు సాధించారు. 11 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించారు. మొత్తం 26 మంది విద్యార్థులకు పరీక్షకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణ సాధించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ ఇండ్ల యేసుపాదం, ప్రధానోపాధ్యాయురాలు ఇండ్ల నిర్మల, ఉపాధ్యాయులు అభినందించారు.

వెంకట భార్గవికి డిఇఒ అభినందనలు

ప్రజాశక్తి-టంగుటూరు : పదో తరగతి పరీక్షా ఫలితాల్లో టంగుటూరు మండలం ఆలకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని పుట్టా వెంకట భార్గవి 595 మార్కులు సాధించింది. ఈ సందర్భంగా పుట్టా వెంకట భార్గవిని జిల్లా విద్యాశాధికారి ఎ. కిరణ్ కుమార్, ఉప విద్యాశాఖాధికారి. చంద్రమౌళీశ్వర్, ఎంఇఒ-2 తన్నీరు బాలాజీ అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేసిన ప్రధానోపాధ్యాయుడు వాకా వెంకటేశ్వర్లును, ఉపాధ్యాయులను అభినందించారు.

ఎంపిడిఒకు వినతి

ప్రజాశక్తి-మద్దిపాడు : ఎస్‌సి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలను మోడల్ స్కూల్ మారిస్తే... తమ పిల్లలు అందరినీ ప్రభుత్వ పాఠశాలకు పంపుతామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు. ఈ మేరకు ఎంపీడీవోకు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ తెల్లబాడు గ్రామంలోని ఎస్‌సి కాలనీలోని పాఠశాల గతంలో మోడల్ స్కూల్ గా ఉండేదని తెలిపారు. 3,4,5 తరగతులను హై స్కూల్‌లో కలపడం వల్ల 1,2 తరగతులు ఇక్కడ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైస్కూల్ కు వెళ్లాలంటే రెండు కిలోమీటర్ల దూరం ఉందన్నారు. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. వినతి పత్రం అందజేసిన వారిలో కాలనీ వాసులు చీకటి సుబ్బారావు, బొల్లెద్దు సుబ్బారావు, అల్లడి సుబ్బారావు, చీకటి సురేష్, జమ్మలమూడి కోటేశ్వరరావు, మేరిగా కోటేశ్వరరావు, చీకటి జనార్ధన్ రావు తదితరులు ఉన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్

కెజిజి హైస్కూలు విద్యార్థుల ప్రతిభ

కెజిజి హైస్కూలు విద్యార్థులు దర్శి నియో జకవర్గ స్థాయిలో అత్యు న్నత మార్కులు సాధిం చారు. బొల్లవరం చంద్రిక రాజేశ్వరి 595, శేషం రాజేష్ 592, తాతిరెడ్డి సోము సాయినాథరెడ్డి 589, చెన్నూరి వెంకట నాగసాయి యశ్విత 588 మార్కులతో విజయ దుందుభి మోగించారు. 580 పైన 13 మంది, 550 పైన 46 మంది మార్కులు సాధించారు. విద్యార్థులను సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. పాఠశాల కరస్పాండెంట్ తూము రాజగోపాల్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కెవి.రమణారెడ్డిలు అభినందనలు తెలియజేశారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-దర్శి


విజయచిహ్నం చూపుతున్న విద్యార్థులు

పొదిలి రోడ్డులోని శ్రీచై తన్య పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలి తాల్లో అద్భుతమైన ఫలి తాలు సాధించినట్లు ప్రిన్సి పల్ ఉదయశ్రీ బుధవారం తెలిపారు. వై.నిత్య 597, ఎన్.తనూష 591, ఎస్.జాహ్నవి 591 మార్కులు సాధించారు. 500 మార్కులకుపైగా 66 మంది సాధించినట్లు ఆమె తెలి పారు. తమ చైతన్య పాఠశాల విద్యాప్రణాళిక, ఉపాధ్యాయులు కృషి, విద్యార్థుల నిరంతర క్రమ, తల్లిదండ్రుల ప్రోత్సహం ఎంత ఉందన్నారు. విద్యార్థులను అభినందించిన వారిలో ఎజిఎం అం జయ్య, ఆర్ఐ అనిల్, కోఆర్డినేటర్ వీరాంజనేయులు, ప్రిన్సిపల్ ఉదయశ్రీ, వైస్‌ప్రిన్సిపాల్ ఖాదర్‌బాష, డీన్ రామచంద్ర, సి బ్యాచ్ ఇన్‌చార్జి కవిత, ఉపాధ్యాయులు ఉన్నారు.


విద్యార్థులతో కళాశాల కరస్పాండెంట్ రాజకేశవరెడ్డి

గౌతమి గ్రామర్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

గౌతమి గ్రామర్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సా ధించినట్లు కరస్పాండెంట్ పి.రాజకేశవరెడ్డి తెలిపారు. బాదం న క్షత్రారెడ్డి 592, కమతం నవీన్‌రెడ్డి 590, మునగా జయిప్రకాశ్ 590 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. 550 మార్కు లకుపైగా 40 మంది, 500 మార్కులకుపైగా 78 మంది ఉత్తీర్ణ త సాధించినట్లు ఆయన తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధిం చిన విద్యార్థులను ప్రిన్సిపల్ పి.పద్మ, ఎం.రామారావు, కరస్పాం డెంట్ పి.రాజకేశవరెడ్డిలు అభినందించారు.

సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి సత్తా

ప్రజాశక్తి-కురిచేడు

కురిచేడులోని సెయింట్ జోసెఫ్‌లో చదువుతున్న బోధనంపాడు గ్రామానికి చెందిన విద్యార్థి వెలుతుర్ల కార్తిక్ రెడ్డి 600 మార్కులకు గాను 594 మార్కులు సాధిం చి మండలంలో మొదటి స్థానంలో నిలి చారు. మండలంలో 77.18 శాతం ఉత్తీర్ణ త సాధించారని ఎంఈవో ఆర్. వస్త్రాం నాయక్ తెలిపారు.


కార్తీక్ రెడ్డి

హనుమంతునిపాడులో..

హనుమంతునిపాడు: హనుమంతుని పాడు మండలం మహమందాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. పిన్నిక నాగ రాజు 582 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, ముక్కు చరితా రెడ్డి 577 మార్కులతో ద్వితీయ స్థానం, నలగాటి వీర శంకర్ 571 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.


నాగరాజు

'పది'లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కనిగిరి: కనిగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదో తరగతి పరీక్షా ఫలితాలలో ప్రతిభను చాటారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అత్యధిక మార్కులను సాధించారు. కనిగిరి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎం.ఆనంద్ 586 మార్కులను సాధించారు. ఆనంద్ పాఠశాల హెచ్ఎం సంజీవ్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు. కనిగిరి బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్కే అయేషా 580 మార్కులు సాధించారు. చింతలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో కనమర్ల కళావతి 578, తాళ్లూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో పీవీ నాగచరణ్ 580, కొత్తపేరువారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో మేడం లక్ష్మీ ప్రసన్న 586, కంచర్ల వారి పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏ.నందిని 581, గురువాజిపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్.శివమణి 577, పాతపాడు ఉన్నత పాఠశాలలో కే ఓబులు చందు 572, మాచవరం ఎంజెపిఏపిసి డబ్ల్యూ ఆర్ పాఠశాలలో ఎస్.పూజిత 585, కనిగిరి మోడల్ స్కూల్‌లో టి జూలీ షహనా 585 మార్కులు సాధించారు.

పీసీపల్లి: పదో తరగతి ఫలితాల్లో పెదఇర్లపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన బి.మమతకు 587 మార్కులు వచ్చాయి. రెండో ర్యాంకు జడ్పీ హైస్కూల్ మురుగమ్మి కు చెందిన పి విష్ణు ప్రియకు 585 మార్కులు వచ్చాయి. మూడో ర్యాంకు పిసిపల్లి కేజీబీవీకి చెందిన ఏ.శైలజకు 580 మార్కులు, మరియు జడ్పీ హైస్కూల్ పీసీపల్లికి చెందిన జి.ఎస్ చరణ్‌కు 580 మార్కులు వచ్చాయి. మండల టాపర్‌గా నిలిచిన మమతను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గోపిరెడ్డి మల్లికార్జున అభినందించారు. కేజీబీవీలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. పెదఅలవాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో చెన్నుపాటి రిషి కుమార్ స్కూల్ టాపర్‌గా నిలిచాడు. గుంటుపల్లి జడ్పీ హైస్కూల్లో 577 మార్కులతో డి.వి మనీషా మొదటి స్థానం సాధించింది. నేరేడుపల్లిలో 579 మార్కులతో కెవి తేజస్విని టాపర్‌గా నిలిచింది.

సిఎస్‌పురం: పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని పెదరాజపాలెం ఉన్నత పాఠశాలకు చెందిన బి.యశస్వి 581 మార్కులు సాధించి మండల స్థాయిలో ప్రథమ స్థానం లో నిలిచింది. తెలగొర్ల సంజయ్ 570 మార్కులు సాధించి ద్వితీయ స్థానం సాధించాడు. సిఎస్.పురం జడ్పీ హైస్కూల్‌కు చెందిన బి.సహారా లక్ష్మి 566 మార్కులు సాధించారు. నల్లమడుగుల జడ్పీ హైస్కూల్‌కు చెందిన షేక్ అఫీజా 561 మార్కు సాధించారు.

వెలిగండ్ల: వెలిగండ్ల మండలానికి చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు సత్తాను చాటారు. కెవిఎన్ అండ్ ఎల్ పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. శంకర్ శెట్టి సృజన్ కుమార్ 592 మార్కులు, శానం ఆదర్శ 579, కే.అజయ్ కుమార్ 551 మార్కులు సాధించారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో డి.లక్ష్మీ జాహ్నవి 593, రాయల కాశీ జాహ్నవి 587, కె.అజయ్ కుమార్ 551 మార్కులు సాధించారు. మొగళ్ళూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్.వెంకట సాయి పరిమళ 586, జి.నాగ యశ్వంత్, వి.విజయ్ 574, నాయబ్ రసూల్ 571 మార్కులు సాధించారు. పందువ నాగులవరం పాఠశాలలో యు.వెంకటకృష్ణ 577, కె.సాక్షిత 564, ఎం నాగస్వేత 563 మార్కులు సాధించారు. కేజీబీవీలో సిహెచ్ నందిని 575 మార్కులు, ఎన్.అమృత 572, డి.సిద్ధమ్మ 567 మార్కులతో నిలిచారు. ఇమ్మడి చెరువు జడ్పీ ఉన్నత పాఠశాలలో కె.రోహిత్ 567, రిబ్కా, వై.రేచల్ 566, డి.లక్ష్మీ 565 మార్కులు సాధించారు.

మర్రిపూడి: పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండల విద్యార్థులు ప్రతిభ చూపారు. మండలంలోని ఐదు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, కాకర్లలోని ప్రైవేటు పాఠశాల కలిపి మొత్తం 296 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 295 మంది ఉత్తీర్ణులయ్యారు. కాకర్ల దీప్సిక పాఠశాల విద్యార్థిని మొల్లల దీప్సికా రెడ్డి 587 మార్కులతో మండల స్థాయిలో ప్రథమంగా నిలవగా, అదే పాఠశాలకు చెందిన జీ వైష్ణవి మరియు కాకర్ల జడ్పీహెచ్‌ఎస్‌కు చెందిన యు. నిహారికలు 586 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. 581 మార్కులతో కాకర్ల జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థిని సిహెచ్ తులసి తృతీయ స్థానం పొందారు.

కొనకనమిట్ల: మండలంలోనీ ఏడు ప్రభుత్వ, ఒక ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులు 440 మంది పరీక్ష రాయగా 384 మంది విద్యార్థులు పాసయ్యారని మండల విద్యాశాఖ అధికారులు ఎస్‌కె.డాంగే షరీఫ్, బరిగే నరసింహారావులు బుధవారం తెలిపారు. పెదారికట్ల జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి పల్లాల మహేందర్‌రెడ్డి 584 మార్కులతో ప్రథమ స్థానం, గొట్టగట్టు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె.పద్మతేజశ్రీ 583 మార్కులతో ద్వితీయ స్థానం, వై.జ్యోతి 579 మార్కులతో తృతీయ స్థానం సాధించారని తెలిపారు.

దర్శి: బుధవారం వెలుబడిన 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో దర్శి ఆదర్శ పాఠశాల విద్యార్థులు అత్యున్నత ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ హసీనభాను తెలిపారు. దారం రాఘవేంద్రారెడ్డి 586, కండెల షాలిని 583, గోళ్ళపాటి లీసాప్రజ్వలిత 574, వనపర్తి హారిక 572 మార్కులు సాధించినట్లు తెలిపారు. 500 మార్కులకుపైగా 20 మంది విద్యార్థులు సాధించినట్లు ఆమె తెలిపారు. ఉత్తమ పలితాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ హసీనాభాను, ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా నిరసన

ప్రజాశక్తి-దర్శి: వక్ఫ్ సవరణ చట్టాన్ని నిరసిస్తూ దర్శిలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. దర్శిలోని అద్దంకి రోడ్డులో గల పెద్దమసీదు నుంచి గడియార స్తంభం మీదుగా కురిచేడు రోడ్డులో పెద్ద ఎత్తున ముస్లింలు బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కూడా గతంలోని ఎన్నడలేని విధంగా పాల్గొని నల్లబ్యాగ్‌లు ధరించి ప్లకార్డ్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు పెదకాలేషేవలి, మిల్లర్ బుజ్జి, రెహమాన్ తదితరులు నాయకత్వం వహించారు.



నిరసన తెలియజేస్తున్న ముస్లింలు

వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కనిగిరి: డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ఫలితాలలో కనిగిరి పట్టణంలోని వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఫలితాలలో ఎప్పటిలాగానే యూనివర్సిటీ ర్యాంకులు మరియు టౌన్ ఫస్ట్ ర్యాంకులు కైవసం చేసుకున్నారు. ఎల్లూరి రంజిత ఒకేషనల్ అగ్రికల్చర్‌లో 400 మార్కులు గాను 319 మా ర్కులు సాధించి యూనివర్సిటీ మూడో ర్యాంకు కైవసం చేసుకుంది. బీఎస్సీ కంప్యూటర్స్ నందు తుపాకుల కృష్ణవేణి 400 మార్కులకు 375 మార్కులు సాధించి టౌన్ ఫస్ట్ సాధిం చింది. బీకాం కంప్యూటర్స్‌లో కామిరెడ్డి కళ్యాణి 400కి 343 టౌన్ ఫస్ట్ సాధించింది. బీసీఏలో ఇండ్ల నందిని గోపాల్ 400 మార్కులు గాను 333 మార్కులు, బిఎస్సి జువాలజీలో మాసి పోగు ప్రిన్సెస్ డైమండ్ 359 మార్కులు సాధించారు. విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అభినందించి బహుమతులు అందజేశారు.



విద్యార్థులను అభినందిస్తున్న డ్రీమ్స్ కరస్పాండెంట్ లక్ష్మీదేవి

'పది' పరీక్షా ఫలితాలలో

డ్రీమ్స్ విద్యార్థుల విజయదుందుభి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక కొప్పోలు రోడ్డులోని డ్రీమ్స్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు పది పరీక్షా ఫలితాలలో విజయకేతనం ఎగురవేశారు. ఎన్.సాయికీర్తన 594 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా బి.లోషిని 593 మార్కులు, ఎస్‌కె.షమ్మా 590 మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు 65 మంది కాగా 590కి పైగా ముగ్గురు, 550కి పైగా 12 మంది విద్యార్థులు సాధించగా.. 500కి పైగా 31 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. ప్రతి సబ్జెక్టులో తెలుగు, హిందీ, మ్యాథ్స్, సైన్స్, సోషల్‌లో 100కి 100 మరియు ఇంగ్లీష్‌లో 98 మార్కులు సాధించారు. ఈ విజయానికి కారకులైన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, సిబ్బందికి పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మీదేవి ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో విద్యాసంస్థ ప్రిన్సిపల్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నారాయణ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల విజయభేరి

పదోతరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో ఒం గోలులోని నారాయణ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారని కరస్పాండెంట్ కొల్లా సౌజన్య తెలిపారు. విద్యార్థిని గుజ్జుల మధులత 588 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. 580కి పైగా 8 మంది విద్యార్థులు, 550కి పైగా 41 మంది, 500కు పైగా 76 మంది విద్యార్థులు మార్కులు సాధించారు. పాఠశాలలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన మధులతని సౌజన్య, ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ ఉపాధ్యాయులు అభినందించారు.


విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ కొల్లా సౌజన్య

గాయత్రి గ్రామర్ స్కూల్‌లో..

స్థానిక సమతానగర్‌లోని శ్రీ గాయత్రి గ్రామర్ స్కూల్ విద్యార్థులు పదోతరగతి ఫలితాల్లో ప్రతిభ ను చాటారు. విద్యార్థి ఎస్.హరిప్రకాష్ అత్యధికంగా 584 మార్కులు సాధించారు. పరీక్షకు హాజరైన 28 మంది విద్యార్థులలో 26 మంది 500 మార్కులకి పైగా సాధించగా 550కు పైగా 14 మంది సాధించారు. విద్యార్థి హరిప్రకాష్ ను కరస్పాండెంట్ రామలక్ష్మి, ప్రిన్సిపల్ జగదీష్ అభినందించారు.


విద్యార్థిని అభినందిస్తున్న కరస్పాండెంట్ రామలక్ష్మి


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ శివకోటిరెడ్డి, ఉపాధ్యాయులు

సత్తా చాటిన 'అపెక్స్' విద్యార్థులు

పది పరీక్షా ఫలితాలలో అపెక్స్ హైస్కూల్ విద్యార్థులు విజయ ఢంకా మోగించారు. విద్యార్థి నిధి కన్వనర్ 590 మార్కులు, బి.కార్తికేయరెడ్డి, వైవి. తరుణ్‌రెడ్డి 588 మార్కులు, వి.వి.యాన్.మహేశ్వరి 585 మార్కులు, యం. నిఖిల్ 584, యం.నరసింహ పునీత్ 581, కె.భువన కతి 578, కె.వి.వి. యాన్.హస్విత్ రెడ్డి, బి. సాయి కౌషిక్ 577), ఏ. గౌతమ్ 576, యస్.వి.సాత్విక్ 575 మార్కులు సాధించారు. 570 పైన మార్కులు 15 మంది సాధించగా 500 పైన మార్కులు 102 మంది సాధించారు. ప్రతి ఇద్దరిలో ఒకరికి 500 మార్కులు సాధించిన ఏకైక విద్యా సంస్థ అపెక్స్ అని కరస్పాండెంట్ కె.శివకోటిరెడ్డి తెలి పారు. విద్యార్థులను కరస్పాండెంట్‌తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

25న ఒంగోలులో ఎపిఆర్ఎస్ఏ సమావేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రభుత్వ పాలనలో కీలకంగా వ్యవహరిస్తున్న తహశీల్దార్ల పాత్రపై చర్చిం చేందుకు సమావేశం ఈ నెల 25న సాయంత్రం 3 గంటలకు ఒంగోలు హెూటల్ సరోవర్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పిన్నిక మధుసూదనరావు, ఆర్ వాసుదేవరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రాతి పదికగా తహశీల్దార్లు, ఎపిఆర్ఎస్ఏ సంఘ ప్రతినిధులతో ఈ సమావేశం నిర్వహిస్తున్నారన్నారు. అదే రోజు ఉదయం 10 గంటలకు ఎపిఆర్ఎస్ఏ అమరావతి సంఘ సమావేశం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎపిఆర్ఎస్ఏ ప్రతినిధులు, తహశీల్దార్లు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

టెన్త్ ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలల ప్రభంజనం

ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు అభినందనలు
పాఠశాలల వద్ద సందడి వాతావరణం


వెంకట శ్రావ్యను అభినందిస్తున్న కరస్పాండెంట్ కృష్ణారెడ్డి

'హనీ' విద్యార్థుల ప్రభంజనం

ప్రజాశక్తి-కనిగిరి

పట్టణంలోని హనీ ఐఐటి అండ్ మెడికల్ ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. కంభం వెంకట శ్రావ్య 592 మార్కులు సాధించి టాప్‌గా నిలిచింది. 100 శాతం ఉత్తీర్ణత సాధించగా, 500కు పైగా 13 మంది సాధించి ప్రతిభను చాటారు. విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ ఎం.కృష్ణారెడ్డి అభినందించారు. స్వీట్స్ తినిపించి సంబరాలు జరిపారు.


విద్యార్థులను అభినందిస్తున్న కరస్పాండెంట్ బాలు ప్రసాద్ రెడ్డి

గోమతి స్కూల్ విద్యార్థుల సత్తా

గోమతి హైస్కూల్ విద్యార్థులు మార్కుల ప్రభంజనం సృష్టించారు. తుమ్మా కార్తీక్ రెడ్డి 593, తమటం గోవర్ధన్ రెడ్డి 593, షేక్ నఫీజ్ భాష 588, బి.సిసింద్ర 586, వి.ప్రణమ్య 585, జి.సుహాసిని 585 మార్కులు సాధించారు. 51 మంది 500 మార్కులు పైగా సాధించారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ బాలు ప్రసాద్ రెడ్డి అభినందించి, స్వీట్లు తినిపించి సంబరాలు జరిపారు.


మాలకొండస్వామిని అభినందిస్తున్న డైరెక్టర్ షేక్ షియాజుద్దీన్

బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రభంజనం

పదో తరగతి ఫలితాలలో కనిగిరి పట్టణంలోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. నూరుశాతం ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించారు. ఎస్.మాలకొండస్వామి 591 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. చైర్మన్ భాస్కర్ రావు, డైరెక్టర్లు షేక్ సియాజుద్దీన్, బండి వెంకటేశ్వర్లు, రాంబాబు, బాల భాస్కర్, నరేంద్రలు ప్రతిభను చాటిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందజేసి స్వీట్లు తినిపించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, డీన్ భాష పాల్గొన్నారు.


ప్రశాంత్


అహల్య


జహాంగీర్ బాషా

ఆల్ఫా విద్యార్థుల విజయకేతనం

పది పరీక్ష ఫలితాలలో కనిగిరి పట్టణంలోని ఆల్ఫా హైస్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. 77 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏ ప్రశాంత్, జి.అహల్య, ఎస్కె జహంగీర్ భాషలు 592 మార్కులు సాధించగా యు.యజ్ఞప్రియ 591 మార్కులు, జి.ప్రమీల 590 మార్కులు సాధించారు. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ జి.మాలకొండ రెడ్డి అభినందించారు. విద్యార్థులకు స్వీట్లు తినిపించి సంబరాలు జరిపారు. ప్రతి ఏటా ఫలితాల ప్రభంజనాన్ని ఆల్ఫా విద్యార్థులు సృష్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.


యజ్ఞప్రియ


ప్రమీల

ఎంహెచ్ఆర్ విద్యార్థుల విజయభేరి


వివేకానంద రెడ్డి


రామకృష్ణ


ఏడుకొండలు

పట్టణంలోని ఎంహెచ్ఆర్ హైస్కూల్ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో విజయభేరి మోగించారు. 52 మంది పరీక్షలకు హాజరుకాగా నూరు శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. 590కి పైగా నలుగురు విద్యార్థులు, 580కి పైగా 11 మంది విద్యార్థులు, 550కి పైగా 29 మంది విద్యార్థులు, 500కు పైగా 41 మంది విద్యార్థులు మార్కుల ప్రభంజనాన్ని సృష్టించారు. విద్యార్థి ఎస్.వివేకానంద రెడ్డి 593, యు.రామకృష్ణ 591, జి.ఏడుకొండలు 591, కె.జస్వంత్ 590 మార్కులు సాధించారు. విద్యార్థులకు పాఠశాల డైరెక్టర్ పి.వరుణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ ఎం.హనుమంతరావులు స్వీట్లు తినిపించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ పి.వరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ అత్యున్నత ఆధునిక ప్రమాణాలతో విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దేలా విద్యాబోధన సాగిస్తూ ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు.


జస్వంత్

అత్యధిక మార్కులతో 'మాంటిస్సోరి'

పది ఫలితాలలో కనిగిరి పట్టణంలోని గార్లపేట రోడ్డులో ఉన్న మాంటిస్సోరి స్కూల్ విద్యార్థులు ఫలితాల ప్రభంజనం సృష్టించారు. విద్యార్థులు ఎం.యశ్వంత్, ఎం.దీపిక 593 మార్కులు సాధించి కనిగిరి టౌన్‌లో ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రతిభను చాటిన విజేతలను పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.పిచ్చిరెడ్డి అభినందించారు. స్వీట్లు తినిపించి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఫీజులతో విలువలతో కూడిన విద్యను అందిస్తున్నామని ఆయన అన్నారు.


యశ్వంత్


దీపిక


మన్సీన్


తస్లీమ్


జుహి మెహనాజ్

మదర్ కాన్సెప్ట్ స్కూల్ విజయభేరి

10వ తరగతి పరీక్ష ఫలితాలలో మదర్ విద్యా సంస్థ తిరుగులేని ఫలితాలు సాధించి తన సత్తా చాటుకుంది. 14 మంది 500 పైన మార్కులు సాధించారు. సయ్యద్ మన్సీన్ 581, షేక్ తస్లీమ్ 566, జుహీ మెహనాజ్ 563 మార్కులు సాధించారు. స్కూల్ ప్రిన్సిపల్ షేక్ షరీఫ్, ఉపాధ్యాయులు అభినందించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు స్వీట్లు తినిపించి సంబరాలు జరుపుకున్నారు.

పొదిలిలో సత్తా చాటిన ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు


విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం

మాంటిస్సోరి విద్యార్థుల సత్తా

ప్రజాశక్తి-పొదిలి

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 590 సాధించి పొదిలి టాప్‌గా మాంటిస్సోరి విద్యార్థి పుల్లగొర్ల రామ్ చరణ్ నిలిచాడు. ఎంఈవో మాలిశ్వపల్లి శ్రీనివాస్ రెడ్డి, పి.నాగలక్ష్మి, పొదిలి బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ కరిమున్ బేబీ కలిసి బొకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ యూ శ్రీనివాసులు మిఠాయిలు తినిపించి సంబరాలు చేశారు.


విద్యార్థికి స్వీటు తినిపిస్తున్న ఉపాధ్యాయులు

విజయదుందుభి మోగించిన గీతాంజలి

స్థానిక గీతాంజలి హై స్కూల్ పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించి విజయదుందుభి మోగించింది. ఈ పాఠశాల విద్యార్థి పి.వెంగళ రెడ్డి అత్యధికంగా 589 మార్కులు సాధించాడు. ఈ సందర్భంగా పాఠశాల చైర్‌పర్సన్ కె.భాగ్యలక్ష్మి పి.వెంగళరెడ్డిని అభినందిస్తూ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ కె. భాగ్యలక్ష్మి, డైరెక్టర్లు కె.ప్రజ్వల, కె.దుర్గా ప్రసాద్, ప్రిన్సిపాల్ యం.ప్రశాంతి, వైస్‌ప్రిన్సిపాల్ బిందు, ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

ఉత్తమ ఫలితాలతో సన్‌షైన్

స్థానిక సన్‌షైన్ ఉన్నత పాఠశాల ఉత్తమ ఫలితాలతో మరోసారి సత్తా చాటింది. గుమ్మళ్ల శేషగిరి అత్యధికంగా 588 మార్కులు సాధించింది. పి.హరిప్రియ 584, కెవి రామ మేఘన 583, ఎస్ ఐశ్వర్య రెడ్డి 581, ఏ య శ్వంత్ రెడ్డి 579, జి శివ మేఘన 575, ఏ యగ్నేష్ రెడ్డి 571, ఎస్.వెంకట సుప్రజ 570, ఎస్ భార్గవి 569, కే బ్రాహ్మణి 552, ఇతర విద్యార్థులు మంచి ఫలితాలతో సంచలనం సృష్టించారు. ఈ సందర్భంగా పాఠశాల కర స్పాండెంట్ ఎస్ రెడ్డి, డైరెక్టర్ ఎస్ పద్మ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల విజయభేరి

పొదిలిలోని ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు పరీక్షా ఫలితాలతో మొదటి స్థానంలో నిలిచారు. ఈ పాఠశాలకు చెందిన కె.రేవతి 587, కె.హర్షిని 586, ఎం.ఉమాదేవి 585, ఎం.వినయ్ కుమార్ 582 మార్కులతో తిరుగులేని విజయ్ భేరి మోగించారు. ఈ విజయానికి కారణమైన యాజమాన్యానికి మరియు అధ్యాపక బృందానికి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, డైరెక్టర్ ఎ.అంజి రెడ్డి, ప్రిన్సిపాల్ నవనీత్ అభినందించారు.


విద్యార్థికి స్వీటు తినిపిస్తున్న దృశ్యం

ఉత్తమ ఫలితాలు సాధించిన ఆల్ఫా

స్థానిక ఆల్ఫా హై స్కూల్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల చెందిన విద్యార్థి షేక్ వస్తాది గారి మన్సూర్ 546 మార్కులు సాధించిన సందర్భంగా టిడిపి యువ నాయకులు షేక్ ఖాసిం అభినందనలు తెలిపారు. విద్యార్థిని అభినందిస్తూ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీ మహర్షి విద్యార్థుల జయకేతనం

స్థానిక శ్రీ మహర్షి పాఠశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. డి.నవ్య శ్రీ 580 మార్కులు సాధించింది. ఈ పాఠశాల విద్యార్థులు జె.అభిజ్ఞ, జి.తేజ వర్ధన్ శర్మ, ఎస్కే మస్తాన్ రఫీలు 571 మార్కులు సాధించారు. జి బాల బ్రహ్మచారి 570 మార్కులు, డివి సాత్విక 568, ఎస్.కె అబీద 566, ఎం.నవ్య 564, యు వి మణికంఠ 561, ఎస్.స్వాతి 559, జే వెంకటేశ్వర్లు 557, పి.దీప్తి ప్రవల్లిక 556, ఎస్.గాయత్రి 550 అత్యధిక మార్కులు సాధించారు.


అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

శ్రీసరస్వతి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తాళ్ళూరు

స్థానిక శ్రీసరస్వతి హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సాధించినట్లు విద్యాసంస్థల ఛైర్మన్ ఎవి.రమణారెడ్డి, డైరెక్టర్లు గణేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డిలు బుధవారం తెలిపారు. చల్లా రేవతి 591 మార్కులు సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు. ఆలోకమ్ అక్షిత, బిజ్జం స్నేహలతారెడ్డి, బుక్కే ఈశ్వర్‌నాయక్, వేమిరెడ్డి భార్గవిలు 586లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను శ్రీ సరస్వతి విద్యా సంస్థల ఛైర్మన్ ఎవి.రమణారెడ్డి, డైరెక్టర్లు గణేష్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు శ్రీరామమూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు.


విద్యార్థులను అభినందిస్తున్న వివేకానంద యాజమాన్యం

సత్తా చాటిన శ్రీ వివేకానంద విద్యార్థులు

ప్రజాశక్తి-దర్శి: పదో తరగతి పరీక్షా ఫలితాలలో శ్రీవివేకానంద స్కూల్ విద్యార్థి కె.అర్జున 594 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ ఎన్.రామాంజనేయులు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు కేక్ తినిపించి అభినందించారు.

వీరయ్య హత్య పట్ల సిపిఎం ఖండన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

సంతనూతలపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు, బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ అధికార ప్రతినిధి ముప్పవరపు వీరయ్య చౌదరి దారుణ హత్యను సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ ఖండిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్‌కె మాబు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రశాంతంగా ఉన్న ఒంగోలు నగరంలో జరిగిన ఈ హత్య జిల్లా ప్రజలును భయాందోళనకు గురిచేసిందని పేర్కొన్నారు. హత్యకు పాల్పడిన వారిని గుర్తించి, దోషులను శిక్షించాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.

వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా

భారీ శాంతి ర్యాలీ

కందుకూరు రోడ్డులో మానవహారం

ప్రజాశక్తి-శింగరాయకొండ

వక్ఫ్ సవరణ చట్టంకు వ్యతిరేకంగా బుధవారం నాడు శింగరాయకొండలో శాంతి ర్యాలీ భారీగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద ఉన్న పెద్ద మసీదు వద్ద నుంచి ర్యాలీ ప్రారంభమైంది. జూనియర్ కళాశాల మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వెనక వైపు నుంచి హెచ్.పీ గ్యాస్ దగ్గర నుంచి పాకల రోడ్డు వరకు వెళ్లి.. అనంతరం జ్యోతిరావు పూలే విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి.. నివాళు లర్పించారు. అనంతరం కందుకూరు రోడ్డు నుంచి ప్రశాంతి థియేటర్ వరకు వెళ్లి అక్కడ నుంచి తిరిగి కందుకూరు రోడ్డు వద్దకు చేరి మానవహారం నిర్వహించారు. అక్కడ జరిగిన సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌కె.మాబు మాట్లాడుతూ ముస్లిములు ఈ భారతదేశంలో ఒక భాగంగా ముందుకు వెళుతున్నారని, బిజెపి, ఆర్ఎస్ఎస్ దేశద్రోహులుగా పేరు తెచ్చుకొని.. ఆ పేరును బయట వాళ్లపై వేయటానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. స్వాతంత్ర పోరాటాల్లో ముస్లిములు ముందుండి పోరాటం చేశారని గుర్తుచేశారు. ఈ బీజేపీ, ఆర్ఎస్ఎస్ వాళ్లు అప్పుడు ఎక్కడ ఉన్నారో చెప్పాలన్నారు. మత ఘర్షణ లేపి.. ఎదుటి వారి మీద నింద వేయటమే బిజెపి, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతమన్నారు. నిజమైన దేశద్రోహులు బిజెపి, ఆర్ఎస్ఎస్ వాళ్లేనని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.శ్రీనివాసులు, టంగుటూరి రాము, సిపిఐ కొండేపి నియోజకవర్గ కార్యదర్శి కె.వీరారెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కె.నాంచార్లు, ఆర్.మోహన్, కొండేపి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బొడ్డు సతీష్, ఎస్‌కె.నాయబ్‌రసూల్, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ పీపుల్స్ జేఏసీ జాతీయ అధ్యక్షులు అంబటి కొండలరావు, షేక్.ఇస్మాయిల్, షేక్.సుల్తాన్, షేక్.లియాఖత్, షేక్.షరీఫ్, షేక్.జావిద్, షేక్.కరీం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కె.సుల్తాన్, ఎస్‌కె.కరీం, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్‌నాయకులు పఠాన్ రియాజ్, మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్.సనావుల్లా, షేక్.యస్దాని, పఠాన్ సల్మాన్‌ఖాన్, పులగుర కష్ణయ్య, ఎర్రమల సుబ్బారావు, చొప్పర వెంకన్న పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలి..

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


కలెక్టర్ వెంకటమురళి

జిల్లాలో గంజాయి, మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి గంజాయి, మాదకద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి మాదకద్రవ్యాలను సరఫరాచేసే వారిపై పిడి యాక్ట్ కేసులు పెట్టాలని చెప్పారు. సమావేశం లో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వర్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, జిల్లా రవాణాశాఖ అధికారి పరంధామరెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

జీవనోపాధులు కల్పించడమే పి4 లక్ష్యం

బంగారు కుటుంబాలను పేదరికం నుంచి బయటకి తెచ్చేలా మార్గదర్శిలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. పి4 అమలు తీరుపై జిల్లా, మండల ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పి4 విధి విధానాలు అమలు కోసం జిల్లా, మండల, గ్రామస్థాయిలో కమిటీలు నియమిస్తామన్నారు.

పింఛన్ల నగదు పక్కదారి పడితే క్రిమినల్ చర్యలు

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల నగదు పక్కదారి పడితే బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకట మురళి హెచ్చరించారు. పింఛన్ నగదు పంపిణీ ప్రక్రియ ముగిసిన తక్షణమే మిగిలిన నగదును ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉందన్నారు. సంతమాగులూరు మండలంలో రూ.6.41 లక్షలు పింఛన్ నగదు ఎందుకు చెల్లించలేదని నిలదీశారు. అలాగే బాపట్ల, బల్లికురవ, మార్టూరు, వేటపాలెం, నిజాంపట్నం మండలాలలోను నగదు పక్కదారి పడితే బాధ్యులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని సంబంధిత అధికారులను ఆదేశించారు. తక్షణమే బాధ్యులను సస్పెండ్ చేయాలని, వారిపై కేసు పెట్టి ఎఫ్ఐఆర్ నమోదుతో చార్జ్ షీట్ పంపాలని తెలిపారు. తక్షణమే సంబంధిత మండలాల నుంచి నివేదిక పంపాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, సిపిఓ కె శ్రీనివాసరావు, డి ఆర్ డిఎ పీడి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, ఎండిఓలు, తహసిల్దార్లు పాల్గొన్నారు.

రూ.25 లక్షలతో కొళాయిలు..

చినగంజాం: పర్చూరు నియోజకవర్గం చిన్నకొత్త గొల్లపాలెం గ్రామంలో జలజీవన్ మిషన్ కింద రూ.25 లక్షలతో కొళాయి కనెక్షన్లు ఇస్తున్నట్లు కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ఇచ్చిన హామీల అమలుపై జిల్లా అధికారులతో బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మంత్రి స్వామి అభినందనలు

ప్రజాశక్తి-టంగుటూరు

పదోతరగతి పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించిన గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అభినందనలు తెలిపారు. 593 మార్కులు సాధించిన పెదపవని గురుకుల విద్యార్థిని ఎస్.కవితను ప్రత్యేకంగా మంత్రి అభినందించారు. గురుకులాలు, సంక్షేమ వసతి గహాల విద్యార్థులు 90 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. గత మూడేళ్ల సగటుతో పోల్చితే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు. మంత్రి లోకేశ్ విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

మున్సిపల్ ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టండి

కలెక్టర్‌కు చీరాల కౌన్సిలర్ల వినతి

ప్రజాశక్తి-చీరాల


కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న కౌన్సిలర్లు

చీరాల మున్సిపల్ ఛైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని కోరుతూ కలెక్టర్ వెంకటమురళికి బుధవారం కౌన్సిలర్లు అందరూ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అయితే మున్సిపల్ పాలకవర్గంలో మొత్తం 33 మంది కౌన్సిలర్లు ఉండగా వీరిలో 22 మంది అవిశ్వాసం కోరుతూ కలెక్టర్‌కు అందజేసిన వినతిపత్రంలో సంతకాలు చేసినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో 17 మంది కౌన్సిలర్లు బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంతకాలు చేసిన పత్రాన్ని ఆయనకు అందజేశారు. అవిశ్వాసం పెట్టేందుకు కౌన్సిలర్లు సరిపడా ఉన్నారని, కావున తేదీని ఖరారు చేయాలని కలెక్టర్‌ను కోరారు. ఈ తరుణంలో ఆమంచి వర్గంలోని కౌన్సిలర్లు అందరూ టిడిపికి మద్దతునిచ్చారు. వైసీపీ కౌన్సిలర్లలో పలువురు కూడా టిడిపికి మద్దతు తెలిపారు. దీంతో కొంతకాలంగా అవిశ్వాసం ఏర్పాటులో జరుగుతున్న ఉత్కంఠకు తెర పడనుంది. అవిశ్వాసం అనంతరం చీరాల మున్సిపాలిటీలో టిడిపి జెండా ఎగరవేస్తే ఛైర్మన్ అభ్యర్థి ఎవరు కాబోతున్నారనే అనే అంశం ప్రస్తుతం చీరాలలో హాట్ టాపిక్‌గా మారింది.

'పది'లో ప్రైవేట్ విద్యార్థుల హవా

- బాణాసంచా కాల్చి సంబరాలు
- పాఠశాలల వద్ద పండుగ వాతావరణం


ఉత్తమ ఫలితాలు సాధించిన 'కేరళ' విద్యార్థులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పదో తరగతి పరీక్షా ఫలితాలలో ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు సత్తా చాటారు. ఒంగోలు నగరంలోని పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు 600కి 597 మార్కులు సాధించి ఔరా అనిపించుకున్నారు. విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించటంతో పాఠశాలల యాజమాన్యాలు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల విడుదల సందర్భంగా ఆయా పాఠశాలల వద్ద పండుగ వాతావరణం నెలకొంది.

మాంటిస్సోరి విద్యార్థుల విజయకేతనం



విద్యార్థికి స్వీట్ తినిపిస్తున్న ప్రకాష్‌బాబు

ఒంగోలు మాంటిస్సోరి విద్యార్థులు రాష్ట్ర స్థాయి మార్కులను సాధించారు. గొల్లపూడి వివిఎస్ జయంత్ శర్మ 600కి 597 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచాడు. మద్దులూరి వెన్నెల రేణుక 593 మార్కులు, గుడిపూడి నిఖిల్ సాయి 592, కొల్లిపల్లి హాసిని వనజవల్లి 591 మార్కులు, ఉప్పలపాటి లక్ష్మీ కార్తికేయ, షేక్ మలిహా ఫాతిమా కోలా జయ శ్రీ సాయి చంద్ర 590 మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ ప్రకాష్ బాబు, కరస్పాండెంట్ శబరినాద్, ప్రిన్సిపాల్ నూరుద్దీన్, నరేష్ అభినందించారు.

గుంటూరు ఆక్స్‌ఫర్డ్ ప్రభంజనం

ఒంగోలు అన్నవరప్పాడు లోని గుంటూరు ఆక్స్ఫర్డ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. పాఠశాల విద్యార్థులు గగనశ్రీ 597 మార్కులు, వసంత సిరి 593, కె మనస్విని 591 అత్యధిక మార్కులు సాధించారు. 500కు పైగా మార్కులను 50 మంది విద్యార్థులు అందుకున్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఛైర్మన్ ఫ్రాన్సిస్ రెడ్డి, డైరెక్టర్ విజయ భాస్కర్ రెడ్డి, జోసఫ్‌రెడ్డి, ప్రిన్సిపల్ పద్మావతి, ఆర్ఐ వేణుగోపాల్ అభినందించారు.

గౌతమి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

ఒంగోలు గోపాల్ నగర్‌లోని గౌతమి హైస్కూలు విద్యార్థులు మరోసారి ప్రతిభ చూపారు. ఫలితాలలో ముత్తంశెట్టి సాత్విక 600కి 596 మార్కులతో సత్తా చాటారు. ఎస్‌కె ఫర్హాన్ అజ్మల్ 593 మార్కులు, ఈ.ఎస్తేరు రాణి 578 మార్కులతో విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి.కిషోర్ కుమార్ మాట్లాడుతూ 550కి పైగా 15 మంది విద్యార్థులు సాధించారని, 100 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారన్నారు. విద్యార్థులను కరస్పాండెంట్ పి.కిషోర్ కుమార్, ప్రిన్సిపల్ సురేష్ అభినందించారు.

ట్రినిటీ విద్యార్థులకు ఉత్తమ మార్కులు

పదో తరగతి పరీక్షా ఫలితాలో ట్రినిటీ హైస్కూలు విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించారు. విద్యార్థులు 568 మార్కులు, 567, 565, 558, 552 ,543, 542, 541, 539, 536, 532, 525, 524, 522, 515, 504, 502, 500 మార్కులు సాధించారు. పరీక్షకు 37 మంది హాజరు కాగా 18 మంది 500కు పైగా మార్కులు సాధించారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ కొప్పోలు సురేష్, ప్రిన్సిపల్ గాయత్రి మౌనిక అభినందించారు.

'గౌతమ్' విద్యార్థుల ఘన విజయం


ఉత్తమ మార్కులు సాధించిన 'గౌతమ్' విద్యార్థులు

పదో తరగతి ఫలితాలలో ఒంగోలు గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులు బి.వేదకౌశల్‌రెడ్డి 594 మార్కులు, ఆర్.చైతన్య సిద్ధార్థ 590, టి.వెంకట నాగ సాయి చరణ్ 590 మార్కులు సాధించారు. పరీక్ష రాసిన 74 మందిలో ముగ్గురు విద్యార్థులకు 590కి పైగా మార్కులు, 550కు పైగా మార్కులు 30 మంది, 500 మార్కులు పైగా 55 మంది సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ ఎం.కొండయ్య, ప్రిన్సిపాల్ పద్మజ, డీన్లు రామారావు, విను అలెక్స్ అభినందించారు.

భాష్యం విద్యార్థుల ప్రతిభ

పదో తరగతి పరీక్షా ఫలితాలలో భాష్యం విద్యార్థులు ప్రతిభ చాటారు. విద్యార్థి ఎం.షాలిని సంహిత 598 మార్కులతో పాటు 595 మార్కులను బి.లాస్యప్రియ, కె.దియా, వి.చైత్ర నికితారెడ్డి సాధించారు. 590కి పైగా 17 మంది, జిల్లా విద్యార్థులు మార్కులు సాధించారు. ఇంతటి ఘన విజయానికి కారకులైన విద్యార్థులు, ఉపాధ్యాయులను ప్రకాశం జెడ్ఇఒ కృష్ణ గిరీష్, బ్రాంచి ప్రిన్సిపల్స్, అకడమిక్ టీమ్ మెంబర్స్ అభినందించారు.

ఆంధ్ర విద్యార్థులకు అత్యధిక మార్కులు

పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఆంధ్ర హైస్కూలు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. పివి హర్షిణి 597 మార్కులు, ఎస్‌కె సుహనా 590, ఎస్‌కె ఆలియా యాస్మిన్ 589, ఎస్.భార్గవ్ రెడ్డి 587, వై.రోహిత్ కుమార్ 587, సిహెచ్ అస్మిత 584, జె.శ్రీను 580 మార్కులు సాధించారు. 550కి పైగా మార్కులను 20 మంది, 500కి పైగా మార్కులను 48 మంది విద్యార్థులు అందుకున్నారు. విద్యార్థులను కరస్పాండెంట్ బి.శ్రీనివాసరావు, డైరెక్టర్ బి.విజయలక్ష్మి అభినందించారు.

'రవీంద్రభారతి' విజయ దరహాసం

పదో తరగతి పరీక్షా ఫలితాలలో రవీంద్ర భారతి విద్యార్థులు మార్కులతో విజయ దరహాసం చేశారు. బికె ఆదిత్య 593 మార్కులు, పి.శివానీ 592, ఆర్.నాగచేతన్ 590 మార్కులు సాధించారు. 58 మంది పరీక్షకు హాజరు కాగా 28 మంది 550కి పైగా మార్కులు అందుకున్నారు. 44 మంది 550కి పైగా మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపల్ టి.లక్ష్మిరాజ్, కరస్పాండెంట్ టి.సాత్విక్ రాజ్ అభినందించారు.

నిర్మల హైస్కూల్ జయకేతనం

పదో తరగతి పరీక్షా ఫలితాలలో నిర్మల హైస్కూలు విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. జస్విత 593 మార్కులు, బి.హర్షిణి 592 మార్కులు, పి.మేఘన మనస్విని 590, ఎస్‌కె కౌసర్ జాహ 590 మార్కులు సాధించారు. 580కి పైగా 19 మంది, 570కిపైగా 34, 560కి పైగా 47, 550కి పైగా 57, సాధించారు. విద్యార్థులను డైరెక్టర్ నల్లూరి సురేంద్ర, ప్రిన్సిపల్స్ ఎస్.విక్టర్‌పాల్, పద్మజ అభినందించారు.

కేరళ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

కేరళ హైస్కూలు విద్యార్థి కె.లక్ష్మీహరిత 592 మార్కులు సాధించారు. పి.చిన్మయి లక్ష్మి 591, వివి.రుచిత 585 సాధించారు. విద్యార్థులను కరస్పాండెంట్ సిబి మైఖెల్ అభినందించారు.


ఉత్తమ ఫలితాలు సాధించిన 'ఆంధ్ర' విద్యార్థులు


ప్రతిభ చాటిన గుంటూరు ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులు


మాట్లాడుతున్న భాష్యం నిర్వాహకులు